జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 188 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:24 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

**పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్**

లక్నో ,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను మిగతా1 2లో..

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

**బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్**
**వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు**

హైదరాబాద్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం మిగతా 2లో..



## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ, తదితరులు
- మహా గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు మిగతా 2లో..

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

**కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు– సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. మిగతా 2లో..

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేయండి

**కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం**

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్

**రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్**


పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు– భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు– ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.



హైదరాబాద్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు– కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ–ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు–, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను మిగతా 2లో..

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

**దాడులను సమర్థించుకున్న నెతన్యాహు**



టెల్ అవీవ్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం మిగతా 2లో..

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్
- మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్–1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్–1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు– బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు– దక్కలేదని మిగతా 12లో..

# దంచి కొట్టింది

**హైదరాబాద్ నగరంలో కుంభవృష్టి**

- వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్
- మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం
- భారీ వర్షంతో నీట మునిగిన మెదక్ పట్టణం
- ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా జోరువానలు
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. గురువారం నగరంలోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్యాట్నీ , తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో.. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు నిలవడంతో.. ఆటోనగర్, పెద్ద అంబర్ పేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్బీనగర్, నాగోల్, బీఎన్ రెడ్డి నగర్, కొత్తపేట, చైతన్యపురి, పంజాగుట్ట, మిగతా 2లో..

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గుతేల్చాలి

**రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్ ,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): గ్రూప్–1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిగతా 12లో..

## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**
**2కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు గుర్తించిన ఈడీ**

హైదరాబాద్, సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు మిగతా 12లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

**పదిమంది మావోల మృతి**

ఖమ్మం,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు– చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ– సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు– పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ–ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.



# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..



ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్‌ఎస్, బీజేడీ, ఎస్‌ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

# దంచి కొట్టింది

మొదటిపేజీ తరువాయి..

అమీర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్ కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం



కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు. మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లల్లోకి చేరింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షం దంచికొట్టింది. గురువారం మధ్యాహ్నం నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నాన్ స్టాప్ గా కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. ఉమ్మడి వరంగల్ లోని హనుమకొండ, కాజీపేట, పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి,లింగాలఘనపూర్, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

మొదటిపేజీ తరువాయి..



వెల్లడించానని, భవిష్యత్తులో హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్‌ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు-దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## హమాస్ నేతలు లక్ష్యంగా

# ఖతార్‌పై దాడులు

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు.

CHANGE OF NAME

I CHAKALI VENKATI ,S/o PENTAIAH, W/o CHAKALI LAXMI(OLD NAMES) HNO:6-12/1, AREPALLY(v), RAJAMPET (M) & Dist: KAMAREDDY, TG shall henceforth be known changed of my pass port in my name, my wife name & my mother name as VENKAMOLLA VENKATI, VENKAMOLLA LAXMI, (NEW NAMES). correct name in my Re issue of pass port.

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను



అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

మొదటిపేజీ తరువాయి..

ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహ బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, వరంగల్

ఫారం-1

(రూలు 6(1)(ఎ) మరియు (బి)

ఉద్దేశమును బహిర్గతపరచు ప్రకటన

ఆర్‌సి నెం. ఇ1/1393/2025 తేది: 30-08-2025

ల్యాండ్ పూలింగ్ (భూసమీకరణ) పథకము / డెవలప్‌మెంట్ స్కీము / ఇతర భూములను సమూహ పరచి బహు యజమానుల భాగస్వామ్యముతో అభివృద్ధి పరచుట కొరకు ఉద్దేశమును తెలియచేయు ప్రకటన

రెవిన్యూ గ్రామము: ఆత్మకూర్ మండలము: ఆత్మకూర్

జిల్లా: హనుమకొండ భూమి విస్తీర్ణము: ఎ 21-20 గుం.

1. ఆత్మకూర్ గ్రామములోని దిగువ తెలిపిన అనుబంధము-1 లోని భూములను లాండ్ పూలింగ్ (భూసమీకరణ) / అభివృద్ధి పరచుట / ఇతర భూములను సమూహపరిచి అభివృద్ధి చేయు స్కీము/ప్రాజెక్టు కొరకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ తరపున అధీకృత అధికారి (కాంపిటెంట్ అథారిటీ) ఉద్దేశమును బహిర్గత పరుస్తూ ఇట్టి ప్రకటన సంబంధిత భూమి యజమానుల భాగస్వామ్యము కోరుతూ వారి నుండి అంగీకార పత్రమును ఫారం-2 నమూనాలో ఇట్టి ప్రకటన వెలువడిన రోజు నుండి (30) దినముల లోపు సమర్పించుటకు గాను కోరనైనది. స్కీము యొక్క ఉద్దేశ్యము, వ్యవహారముల మరియు ఇందులో ఇట్టి సంస్థ / ప్రభుత్వము / భూమి యజమానుల యొక్క పాత్ర, బాధ్యతలు, స్కీము యొక్క ప్రధాన/ విశిష్ట అంశములు మరియు విధి విధానములను అనుబంధం-2 లో చూపనైనది. ఫారం-2 నమూనా మరియు అనుబంధం-2 కార్యాలయ నోటీసు బోర్డుపై వుంచనైనది.
2. ఇట్టి ప్రకటన జారీ చేసిన (30) దినముల లోపు సంబంధిత భూమి యజమానులు లేక ఇట్టి భూములపై ఆసక్తి కలిగిన వారు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ వారు చేపడుతున్న పై స్కీము విషయములో భాగస్వాములగుటకు తగు సూచనలు గాని ఏమైనా అభ్యంతరములు ఉన్నచో వ్రాతపూర్వకంగా దిగువ తెలిపిన అధీకృత అధికారి ఎదుట సమర్పించవలెను. ఇట్టి తేదీ తదుపరి అందిన అభ్యంతరములు గాని, సూచనలు గాని తిరస్కరించబడును.
3. ఈ స్కీములో ప్రతిపాదిత భూములు మరియు వాటి విస్తీర్ణము దిగువ తెలిపిన అధీకృత అధికారి కార్యాలయములో ప్లాను యుక్తముగా భూమి యజమానులు మరియు ప్రజలు సమాచారార్థము మరియు వారి పరిశీలన కొరకు కార్యాలయ పనివేళ యందు అందుబాటులో ఉంచనయినది.
4. ఇట్టి స్కీములో భాగస్వామ్యము కోరు/ఆసక్తి గల భూమి యజమానులను ఉద్దేశించి ఇట్టి స్కీము యొక్క విధి విధానములను, భూమి అభివృద్ధి పరుచుట కొరకు అంగీకారము తెలిపిన యెడల అట్టి అభివృద్ధి పొందిన భూములలో వాటా (షేర్) రూపములో వారికి లాభసాటి చేకూరు అంశములను వివరించుటకు గాను దిగువ తెలిపిన అధీకృత అధికారిచే సమావేశము ఏర్పాటుచేసి అందరు భూ యజమానులకు విశదపరచబడును. మరియు అంగీకారము తెలిపిన వారి నుండి అంగీకార పత్రముతో పాటు దరఖాస్తు చేయుట కొరకు నిర్దేశించబడిన ఫారం-2 నమూనాను ఇందు వెంట జతపరచనయినది.

అనుబంధము-1

లాండ్ పూలింగ్ మరియు అభివృద్ధి పథకము / ప్రాజెక్టు పరిధిలోనికి ప్రతిపాదించబడిన సర్వే నెంబర్లు మరియు వాటి విస్తీర్ణము

రెవిన్యూ గ్రామము: ఆత్మకూర్ మండలము: ఆత్మకూర్

జిల్లా: హనుమకొండ భూమి విస్తీర్ణము: ఎ 21-20 గుం.

| క్రమ సం ఖ్య | రెవిన్యూ సర్వే నెం. | సుమారు విస్తీర్ణం (ఎ.గుం) | భూమి స్వభా వము | పట్టాదారు/ అనుభవదారు పేరు | అనుభవ విస్తీర్ణం |
|---|---|---|---|---|---|
| 1 | 968/బి/3/2 | 0-11 | పట్టా | రేవూరి రమ భర్త రాజిరెడ్డి | 0-11 |
| 2 | 968/బి/3/1 | 1-20 | పట్టా | రేవూరి అనిల్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి | 1-20 |
| 3 | 968/బి/2 | 0-34 | పట్టా | రేవూరి గణపతి రెడ్డి తండ్రి రాజిరెడ్డి | 0-34 |
| 4 | 968/బి/1 | 0-35 | పట్టా | రేవూరి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి | 0-35 |
| 5 | 967/ఎ | 4-26 | పట్టా | చిదిరాల జయమ్మ భర్త మోహన్‌రెడ్డి | 4-26 |
| 6 | 966/ఎ2, 967/1, 968/ఇ, 968/సి | 5-00 | పట్టా | చిదిరాల ప్రేమకర్‌రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి | 5-00 |
| 7 | 14/ఎ/1, 966/ఎ1 | 3-23 | పట్టా | చిదిరాల మధుకర్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి | 3-23 |
| 8 | 14/ఎ/2, 966/2 | 4-31 | పట్టా | చిదిరాల కరుణాకర్‌రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి | 4-31 |
| | మొత్తం | 21-20 | | | |

సం/- అధీకృత అధికారి మరియు ఉపాధ్యక్షులు, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, వరంగల్

స్థలం: హనుమకొండ

తేది: 30.8.2025

DIPR RO.No.593/LA/PP/Advt/Pub/2025-26

## మండల స్థాయి టిఎల్ఎం మేళ



నిర్మల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) : తరగతి గదిలో బోధనా అభ్యసనను సమవర్ధవంతంగా ఆసక్తికరంగా మార్చడానికి టిఎల్ఎం ఎంతో ఉపకరిస్తుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్ బాబు అన్నారు .సోన్ మండలం కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల స్థాయి టీఎల్ ఎం మేళ నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల చెందిన ఉపాధ్యాయులు తాము స్వయంగా తయారు చేసిన టిఎల్ఎం ను ప్రదర్శించారు. తెలుగు ఆంగ్లం గణితము సైన్స్ లకు సంబంధించిన పలు టిఎల్ఎంలు ఆకట్టుకున్నాయి. బోధన అభ్యసన ప్రక్రియలో టిఎల్ఎం వినియోగంపై పలు ఉపాధ్యాయులు వివరించారు.ఉత్తమంగా ఎంపికైన మేళను అభినందించి దానిని జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపుతున్నట్లు రమేశ్ బాబు తెలిపారు.

## జ్వాలాముఖి ఋషి పంచమి వేడుకలు

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- మధుర సమాజ్ సంప్రదాయపు దుస్తులు ధరించి నృత్యాలు అనిల్ జాదవ్





బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 11 సెప్టెంబర్ : బజార్ హత్నూర్ మండలంలోని చందునాయక్ తాండ గ్రామంలో ప్రతీ ఏటా జిర్వహించే జ్వలముఖి కాలుబాబా ఋషి పంచమీ వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మహారాజ్, ధర్యావసింగ్ మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్ కు సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రేమ్ సింగ్ మహారాజ్ ను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మధుర సమాజ్ సాంప్రదాయపు దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలా నాయకులు, మండల ప్రజలు భక్తులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ సిడిపిఓగా శ్రీలత

- బాధ్యతల స్వీకరణ



ఖానాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఖానాపూర్ సిడిపిఓగా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు ఇదే కార్యాలయంలో సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీలతకు ప్రభుత్వం అదనపు బాధ్యతల ఉత్తర్వులను జరిచేసినట్లు తెలిపారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ తోటి ఉద్యోగ సిబ్బంది అంగన్వాడి ఉపాధ్యాయులు సమన్వయంగా బాధ్యతలు నిర్వర్తించి సమయపాలన పాటించాలన్నారు మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని శ్రీలత అన్నారు.


## రోడ్డు వేశారు అంతలోనే మరిచారు

- అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు
- ఇక్కట్ల పాలవుతున్న ప్రయాణికులు



లోకేశ్వరం సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి) : రోడ్డు వెయ్యకుండా ఉంటే బాగుండే ఇదేం తిప్పలురా నాయనా అని చర్చించుకుంటున్నారు ఇదేంటి అని ఆశ్చర్యపోతున్నారా అవును నిజమే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న సంఘటన లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామం నుండి ముధోల్ మండలంలోని చింతకుంట తాండవరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు ఆదిలోనే హంసపాదు అన్నట్టు రోడ్డు వేసి అసంపూర్తిగా వదిలి ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ కస్సు బుస్సుమంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరైన రోడ్డు4.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 12 లక్షల రూపాయలు మంజూరైనప్పటికీ సదరు కాంట్రాక్టర్ గత వేసవిలో పని ప్రారంభించగా అప్పటినుండి ఇప్పటివరకు పని అసంపూర్తిగా ఉండడంతో వానచోదకులు ఇబ్బంది పడుతున్నారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్య మో అధికారుల అలసత్వ మో తెలియదు కానీ ప్రజలు మాత్రం ఇబ్బంది పడుతున్నారు ఈ రోడ్డు వెంబడి చింతకుంట తండా ఎడబిడ్ నుండి భైన్సా వరకు ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారు ఇప్పటికైనా పనిని ప్రారంభించి ప్రజల కష్టాలను తీర్చాలని అధికారులని ప్రయాణికులు వేడుకుంటున్నారు ఈ విషయమై రోడ్డు భవనాల శాఖ ఏఈ గారిని వివరణ కోరగా త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

## సత్తనపల్లిలో ఇందిరమ్మ కమిటీ సమావేశం ఎంపీడీవో రత్నాకర్ రావు



ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : మండలంలోని సత్తనపల్లి, గోడల పంపు గ్రామ పంచాయతీలలో తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పట్ల ఆ కమిటీ సభ్యులచే గురువారం సమావేశాన్ని ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకరావు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోడల పంపు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అక్కడ చేపడుతున్న ఇండ్ల నిర్మాణాల గూర్చి చర్చించారు అనంతరం సత్తెనపల్లి పంచాయతీలో నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించారు త్వరగా తిననిర్మానాలు పూర్తిచేసి బిల్లులు పొందాలన్నారు నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి సమస్యలున్న తమకు తెలుపాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో సమస్యలు మెడికల్ బోర్డు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల, విజిలెన్స్, క్యాడర్ స్కీమ్ అమలులను పరిష్కరించాలి



సింగరేణి కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ కీలక సమావేశం జరిగింది.

మంచిర్యాల 11,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : సింగరేణి కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించడంతో పాటు, కార్మికుల పట్ల యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని ఎదుర్కొనే విధానాలపై ఐఎన్‌టీయూసీ నాయకత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు .అదేవిధంగా, లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికుల బోనస్, పర్క్‌పై ఐటీ మాఫీ వంటి అంశాలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లేలా నిర్ణయించారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు–మెడికల్ బోర్డు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల సమస్యలు, విజిలెన్స్ సమస్యలు, క్యాడర్ స్కీమ్ అమలు వంటి అంశాలను రాబోయే జెసిసిసి సమావేశంలో చర్చించాల్సిన ముఖ్య అంశాలుగా గుర్తించారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ఎస్. నరసింహ రెడ్డి, పి. ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, సి.త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, వైస్ ప్రెసిడెంట్లు జోగ భుచ్చయ్య, రాఘుపతి రెడ్డి, కలవేన శ్యామ్, జనరల్ సెక్రటరీలు వి. వికాస్ కుమార్ యాదవ్, పి.రాజేందర్, ఎం.డి. అక్తమ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్, రీజినల్ జనరల్ సెక్రటరీలు కె. అల్బర్ట్, గోచికొండ సత్యనారాయణ ఆరెపల్లి శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కె.సదానందం–ఆర్జీ1 ఏరియా, రవీందర్ రెడ్డి – ఆర్జీ3 ఏరియా,మాధుకర్ రెడ్డి–భూపాలపల్లి ఏరియా, దేవి భూమయ్య–మందమర్రి ఏరియా, పేరం శ్రీనివాస్ – బెల్లంపల్లి ఏరియా, పీతాంబరం – కార్పొరేట్ ఏరియా, జె.వెంకటేశ్వర్లు–యల్లందు ఏరియా, కృష్ణం రాజు– మణుగూరు ఏరియా, మహిళా ఐఎన్‌టీయూసీ అధ్యక్షురాలు శ్రీమతి శేష రత్నం, యువజన ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాజు, కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు వాడేపల్లి దాస్, ఇతర నాయకులు మహబూబ్, జాన్ లు పాల్గొన్నారు.

## డేటా సైన్స్ పైన ఉపాధ్యాయుల శిక్షణ

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై మెళుకువలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) : మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన తీరును మార్చడానికి రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ ఉపాధ్యాయులకు వినూత్నంగా డేటా సైన్స్ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయాలను తెలుసుకోవడానికి శిక్షణను ఏర్పాటు చేశారు .దీనికి సంబంధించి గత నెల రోజుల క్రితం హైదరాబాదులో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన ఎస్ ఆర్ పి లకు శిక్షణను అందించారు . రాష్ట్ర ఆర్పీలతో జిల్లా ఆర్పీలకు ఈ విషయాలను అవగాహన కల్పించారు .డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి సంబంధిత శిక్షణను ఉపాధ్యాయులు అందరికి ఈ నెల 20 లోపు అందించాలని లేఖ నంబరు 1133-8/2025 విడుదల చేశారు .ఈ మేరకు 18 తేది నుంచి 20 తేదివరకు ఈ శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ప్రభుత్వం బోధన అభ్యసన ప్రక్రియలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా వివిధ మార్పులను తీసుకవస్తుంది. ఇప్పటికే కంప్యూటర్ విద్యను ప్యానెల్ బోర్డు ద్వారా డిజిటల్ తరగతులను ప్రభుత్వ పాఠశాలకు చేరువ చేసింది. ఈ డిజిటల్ తరగతులు వల్ల విద్యార్థులు ఆసక్తికరంగా విద్యను అభ్యసిస్తున్నారు .ఈ ప్యానెల్ బోర్డుల వినియోగంపై ఉపాధ్యాయులను తర్ఫీదు చేశారు. జిల్లా స్థాయిలో శిక్షణను అందించడమే కాకుండా కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించే సమావేశాల్లో కూడా పానెల్ బోర్డు వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ద్వారా సంబంధిత ప్యానెల్ బోర్డులో ఆరు నుంచి తదితరులకు సంబంధించిన వివిధ విషయాలకు సంబంధించిన పాఠాలను పొందుపరిచారు. డిజిటల్ తరగతుల వలన అభ్యసన ఆసక్తికరంగాను అహ్లాదంగాను కొనసాగుతుందని అభిప్రాయం పలువురిలో వ్యక్తం అవుతుంది. దీంతో పాటు తాజాగా సాంకేతిక విద్యలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న డేటా సైన్స్ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత విషయాలపై కూడా ఉపాధ్యాయుల్లో అవగాహన కల్పించడానికి శిక్షణ ఏర్పాటు చేసింది. దీనివల్ల ఉపాధ్యాయులకు సాంకేతిక పరిజ్ఞానం సొంతమవడం కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా పలు విషయాలను అభ్యసించే అవకాశం కలుగుతుంది. ప్రధానంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు భౌతిక రసాయన శ సాంఘిక శాస్త్ర మరియు ఆంగ్ల ఉపాధ్యాయులకు ఈ శిక్షణను అంది అందివ్వనున్నారు ఈ శిక్షణ ఫలాలు విద్యార్థుల దరికి చేరి సఫలమయ్యేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని పలువురు అంటున్నారు.

## గిరిజనుల చిరకాల స్వప్నం నె రవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి



- అమరవీరుల స్మారకం ఇంద్ర వెల్లి స్మృతి వనం
- ఇంద్రవెల్లి అమరవీరుల కుటుం బాలకు అండగా ప్రభుత్వం
- ఒక్కో కుటుంబానికి రూ 10 లక్షల ట్రైకార్ యూనిట్
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇం ఛార్జి మంత్రి జూపల్లికృష్ణారావు



ఆదిలాబాద్, బ్యూరో సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి) : భూమి కోసం విముక్తి కోసం దో పడికి వ్యతిరేకంగా తిరగబడి ఆసువులు బాసిన అమరవీరు ల స్మారకార్థం ఇంద్రవెల్లి లో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేల కు ఆ కళను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సై జ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. సీఎంగా అధి కార పగ్గాలు చేపట్టిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపా న్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉ త్తర్వులు జారీ చేశారని, అవస రమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశా మని తెలిపారు. ఈ స్మృతి వ నం వద్ద ఏటా ఆదివాసి అమ రులకు స్వేచ్ఛా వాతావరణంలో నివాళులు అర్పించుకునేం దుకు ప్రభుత్వం అవకాశం ఇ చ్చిందని చెప్పారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూ ర్, ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి అ మరవీరుల కుటుంబ సభ్యుల కు రూ? 10 లక్షల విలువగల ట్రైకార్ యూనిట్ల పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో డబ్బులు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయండి





- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి
- ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతి వం ప్రారంభోత్సవం
- మంత్రి తోపాటు పర్యటనలో పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృ ద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలంగాణ రా ష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎ క్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృ ష్ణారావు అన్నారు.గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిం చిన మంత్రి పలు సంక్షేమ, అ భివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించారు. బోథ్ లో నిర్వహించి న కార్యక్రమంలో మంత్రి పాల్గొ ని పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను, ఇం దిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల ను అందజేశారు. అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూ పం వద్ద స్మృతి వనాన్ని ప్రారం భించారు. అమరవీరులకు టుంబ సభ్యులకు ట్రై కార్ యూనిట్లను పంపిణీ చేశారు. తదనంతరం ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోల బ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్దిదారులను అ ధికారులు కానీ, ప్రజాప్రతి నిధులు ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసు కుంటామ ని, అలా ఎవరైనా డబ్బులు అ డిగితే నేరుగా నాకు ఫోన్ చే యాలని తన నంబర్ ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావు అం దజేశారు. అంతకుముందు ఇం ద్రవెల్లి స్థూపం వద్ద ఏర్పాటు చే సిన సమావేశంలో మంత్రి మా ట్లాడారు.భూమి కోసం విముక్తి కోసం దోపడికి వ్యతిరేకంగా తి రగబడి అసువులు బాసిన అ మరవీరుల స్మారకార్థం ఇంద్ర వెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పా టు చేయాలన్నది ఇక్కడి గిరిజ నుల చిరకాల స్వప్నమని, ఎట్ట కేలకు ఆ కల నెరవేరిందని అ న్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన వెం టనే ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తి స్తూ ఉత్తర్వులు జారీ చేశారని, అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయ లతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృ తి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావర ణంలో నివాళులు అర్పించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు. ప్రజల జీ వన ప్రమాణాలను మెరుగు ప ర్చడానికి ప్రభుత్వ, సంక్షేమ ప థకాలు మాత్రమే సరిపోవని, సామాజిక రుగ్మతలను రూపు మాపినప్పుడే నవ సమాజం నిర్మితమవుతుందని ఉద్బోధిం చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ దండే విట్ట ల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్, డిసిసిబి చైర్మన్ అడ్డి రెడ్డి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ మ ల్లెపూల నర్సయ్య, టి పిసిసి ఉ పాధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణు గోపాలా చారి, కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గ జేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్పీ అఖిల్ మ హజాన్ తదితరులు పాల్గొన్నా రు.

## అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- ఎఫ్డివో రామ్మోహన్



జన్నారం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : అటవీ, వన్యప్రాణులను రక్షించే క్రమంలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జన్నారం ఎఫ్డివో రామ్మోహన్ అన్నారు. జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జన్నారం అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో, తాళ్లపేట రేంజ్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అటవీ, వన్యప్రాణులను రక్షించే క్రమంలో ప్రాణాలు అర్పించిన అటవి సిబ్బంది చిత్రపటాలకు పూలమాలలు వేసి, మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను వన్యప్రాణులను రక్షించడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అటవీ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్వో సుష్మరావు, సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ తమ ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

- మంచిర్యాల వయో వృద్దుల కేంద్రంలో "ఉచిత మెడికల్ క్యాంపు"



మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : సీనియర్ సిటిజన్స్ అయిన పురుషులు, మహిళలు తమ ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ మెడికల్ డాక్టర్ హరీష్ సూచించారు. గురువారం మంచిర్యాల పట్టణం లోని కాలేజీ రోడ్డులో గల వయో వృద్దుల డి-కేర్ సెంటర్ లో ప్రభుత్వ ఆరోగ్య శాఖా తరపున ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు లో అధిక సంఖ్యలో సీనియర్ సిటిజన్స్ పాల్గొని వైద్య చికిత్సలు చేయించు కున్నారు .వైద్య సిబ్బంది వీరికి షుగర్, బి.పి తదితర చికిత్సలు చేసి రోగానికి సంబంధించిన మందులను వయోవృద్దులకు అందజేశారు .ఆరోగ్యంగా ఉండటానికి నడక, వ్యాయాయం లాంటివి ఉపయోగ పడతాయని ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని అన్నారు. ఏదైనా రోగం వస్తే ఈ వయస్సులో అల్సత్వంగా ఉండకుండా డాక్టర్ ను సంప్రదించాలని, ఇంటి పెద్దతో పాటు పార్టి ఒకారు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎమ్ఓ దీక్షిత, ఎచ్ ఈ ఓ శ్రీనివాస రావు, ఎస్ఏలు అంజలి, పద్మ, సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు, రాళ్లబండి రాజన్న, పోచయ్య బి.కృష్ణ, పురుషులు మహిళలు పాల్గొన్నారు.

## మంచిర్యాల "సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం



మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా వనిత వాక్కు ఫౌండేషన్ వారు ఆత్మహత్యల నివారణ వారోత్సవాలు గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల "సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మనిషి ఆలోచన విధానం గురించి మాట్లాడుతూ, ఆత్మహత్యలు మనిషి సమస్యకు పరిష్కారం కాదన్నారు. వైస్ ప్రిన్సిపల్ జి.అనుష, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ డ%జి% అండ్ ఎన్ ఎస్ ఎస్డ%జిజి% ప్రోగ్రాం ఆఫీసర్స్ కే.రజిత, జి.ప్రభావతిలు నిర్వహించారు.

## దాడికి గురైన కాటం రాజును పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



మంచిర్యాల 11, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ వారి చేతిలో దాడికి గురై,తీవ్రంగా గాయపడి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని, డిశ్చార్జి అయిన కాటం రాజును బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ధైర్యము చెప్పి బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## కోనేరు కోనప్ప ఆదేశాలతో సహాయం అందించిన నాయకులు...



బెజ్జూర్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని గోల్కొండకు చెందిన మాజీ ఎంపీటీసీ న్యాయని భాగ్య తండ్రి మండిగా బుందాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. కోనేరు అభిమానులు నాయకులువారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కోనేరు కోనప్ప ఆదేశాలతో 2000 రూపాయల ఆర్థిక సహాయం 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుజాడి శేఖర్ వార్డు సభ్యులు షౌఖత్ అలీ నాయకులు తెలంగాణ జావిద్ అమిరుద్దీన్ తంగడపల్లి మహేష్ పుల్లూరి సతీష్ షేర్ ఖాన్ సర్జాద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

### పిడుగుపాటుకు గురై చనిపోయిన
## బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

– సంపత్ కుమార్ సహకారంతో ప్రభుత్వం తరఫున
5 లక్షలు ఆర్థికసాయం ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 11:** బుధవారం రోజున అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం భూమ్ పురం,పులికల్ గ్రామస్తులు పిడుగు పాటుకు గురై ముగ్గురు చనిపోయిన సంగతి తెలిసిందే.అట్టి విషయం తెలుసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అట్టి విషయాని కాంగ్రెస్ నాయకులకు తెలుపగ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచారి గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీను అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప ఐజ మండల కాంగ్రెస్ పార్టీ ఉత్తనూరు జయ్యన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న భౌతిక గాయాన్ని సందర్శించడం జరిగింది.ఆచారి మాట్లాడుతూ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మేము ఇక్కడికి రావడం జరిగింది.బుధవారం రోజున పిడుగుపాటుకు గురై ఎవరైతే చనిపోయినారో ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది అని సంపత్ కుమార్ తెలిపారు అని ఆచారి తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు మరియు ఇంద్రమ్మ ఇల్లు అంతేకాకుండా అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఆ కుటుంబాలకు ఉంటుందని మాజీ సంపత్ కుమార్ తెలిపారు అని తెలియజేయడం జరిగింది.మట్టి ఖర్చులకు కూడా కలెక్టర్ తో మాట్లాడి శాంక్షన్ చేయించడం జరిగింది.పిడుగుపాటుకు గాయాలై కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందిస్తామని సంపత్ కుమార్ హామీ ఇవ్వడం జరిగింది అని ఆచారి తెలిపారు.ప్రస్తుతం అకాల వర్షాల వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి కాబట్టి ప్రజలు రైతులు గొర్రెలు,పసులు మేపేవారు జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు.

## గట్టు మండల అంగన్వాడీలకు 49 టాబ్లెట్లు, బ్లూటూత్ స్పీకర్ల పంపిణీ




**గద్వాల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు 49 ట్యాబ్ లు,బ్లూటూత్ స్పీకర్లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు మండలములో అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ సహకారంతో నడుస్తున్న శిక్షణ ఫౌండేషన్,భవిష్య భారత్,నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గట్టు మండల అభివృద్ధిలో ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.నీతి ఆయోగ్ సూచించిన 39 అంశాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు.గట్టు అంగన్వాడీ కేంద్రాల్లో 7 సూచికలలో నమోదు శాతం తక్కువగా ఉన్నందున వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా పోషణ్ ట్రాకర్ అప్డేట్,అంగన్వాడీల సాంకేతిక వినియోగాన్ని పెంచే ఉద్దేశంతో నీతి అయోగ్%-%ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ ద్వారా రూ.2.40 లక్షల వ్యయంతో 12 టాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ ద్వారా 37 టాబ్స్,37 బ్లూటూత్ స్పీకర్లను అందజేసి,మొత్తం 49 టాబ్లెట్లు గట్టు అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగినది.ఈ టాబ్స్ పోషణ్ ట్రాకర్ అప్డేట్‌తో పాటు టీచర్లు,విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపు కోసం ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ దక్షిణ జోన్ హెడ్ లలిత ఆర్.హెుల్లా మాట్లాడుతూ,పోషణ్ అభియాన్‌లో నమోదు శాతం పెంచేందుకు సి ఎస్ ఆర్ నిధులతో దాదాపు రూ.11 లక్షల వ్యయంతో 37 టాబ్స్, 37బ్లూటూత్ స్పీకర్స్ లను అంగన్వాడీ కేంద్రాలకు ఇస్తున్నట్లు తెలిపారు. గట్టు మండలంలోని 23పాఠశాలలలో "ప్రేరణ%-%ఎఫ్.ఎల్.యెన్ ప్రోగ్రామ్, స్టెమ్ అవగాహన"కార్యక్రమం అమలు అవుతోందని, అదనంగా 6 హైస్కూల్‌లలో డిజిటల్ స్కిల్స్ శిక్షణ అందిస్తున్నామని వివరించారు. భవిష్య భారత్ ప్రతినిధులు మాట్లాడుతూ,సమగ్ర గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ కింద అంగన్వాడీ అభివృద్ధి,చెక్‌డ్యామ్‌లు,సహజ వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి యూనిట్లు, స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత కార్యక్రమాలు, చెక్‌డ్యామ్‌లు, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, గట్టు అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్య రాణి,నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్, నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులు రమేశ్,విజయ్, రంగస్వామి, భవిష్య భారత్ సభ్యులు రాజశేఖర్, వినయ్, శిక్షణ ఫౌండేషన్ సభ్యులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం తప్పని తిప్పలు

– రోజుల తరబడి గంటల కొద్ది ఎదురుచూపులు
– ఉదయం నుంచే సొసైటీ వద్ద బారులు తీరిన రైతులు




**దేవరకద్ర సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో రైతన్నలు గురువారము యూరియా కోసం నాన్న తంటాలు పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసము ప్రతిరోజు రైతులకు తప్పని తిప్పలు ఎదురవుతున్నాయి. సొసైటీ కేంద్రాల వద్ద రోజుల తరబడి గంటలకొద్దీ యూరియా కోసం రైతులు ఎదురుచూపులు చూడవలసి వస్తుంది. యూరియా కోసము ఎన్నిసార్లు ధర్నాలు రాస్తారోకోలు చేసినా కూడా యూరియా కొరత మాత్రం ఇంకా తీరడం లేదు. గతంలో ఎన్నడలేని విధంగా ఈసారి యూరియా కొరత చాలా తీవ్రంగా ఉన్నదని టోకన్లో తీసుకున్న కూడా రైతులకు సక్రమంగా యూరియా చేసుకుంటే అందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు చొరవ తీసుకొని యూరియా సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని రైతులు కోరుతున్నారు.

### యూరియా కొరత.. తీరని వెత.. పడిగాపులు కాస్తున్న అన్నదాత



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం రైతు వేదికలు ఆగ్రోస్ రైతు కేంద్రాల వద్ద రాత్రి,పగలు ఆడ ,మగ తేడా లేకుండా నిద్రాహారాలు మానుకొని యూరియా కోసం క్యూలో నిలబడి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నడు లేని విధంగా యూరియా కొరత ఏర్పడడంతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. అధికారులు పోలీసులపై తిరగబడితు మహిళలు చెప్పులతో కొట్టుకునే స్థితికి దిగజారి పోయింది. చేతికి వస్తున్న పంటకు సరైన సమయంలో ఎరువులు వేయకపోతే తీవ్రమైన నష్టం వస్తుందని రైతులు ఆవేదనతో యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. పోలీసులను పెట్టి టోకెన్ సిస్టంలో సరఫరా చేయడం జరుగుతుంది. గురువారం మండల కేంద్రంలోని మహమ్మదాబాద్ దేశాయిపల్లి ఎక్స్ రోడ్లలో కలిపి రెండు లారీల యూరియా సరఫరా చేయడం జరిగింది. యురియా కోసం రైతులు అధిక సంఖ్యలో ఆగ్రోస్ రైతు కేంద్రాల వద్ద భారీగా క్యూ లైన్ లలో నిలబడడంతో ఘర్షణలు జరగకుండా పోలీసులు టోకెన్ సిస్టం పెట్టి భద్రత కల్పిస్తూ యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది. అక్కడక్కడ పోలీసులకు అధికారులకు రైతులకు మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి.

### క్రైస్తవ, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం
## ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుంది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటికకు భూకేటాయింపు, చర్చిల నిర్మాణపు అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం,క్రైస్తవ మైనార్టీలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ,తదితర అంశాలపై పాస్టర్లతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,క్రైస్తవ మైనార్టీల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.క్రైస్తవుల అత్యధిక జనాభా ఉన్న గ్రామాల జాబితా ఆధారంగా, ప్రభుత్వ స్థలాలలో స్మశాన వాటికలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మ్యారేజ్ లైసెన్సులు జారీకి వచ్చిన దరఖాస్తులను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.నిబంధనల ప్రకారం బిసి–సి కుల ధ్రువీకరణ పత్రాలను విచారణ జరిపి అందించడం జరుగుతుందని అన్నారు.కమ్యూనిటీ హాల్ లను ఎంపీ/ఎమ్మెల్యే నిధులతో మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.చర్చిల రిజిస్ట్రేషన్ కొరకు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,కృష్ణానది వద్ద క్రైస్తవులకు ప్రత్యేక స్నానాల ఘట్టాన్ని ఏర్పాటుకు పరిశీలించడం జరుగుతుందన్నారు.కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ,క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించడం హర్షనీయమన్నారు. క్రైస్తవుల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుషిత, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు
## టిప్పర్లు, ఒక ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కోస్గి ఎస్సై బాలరాజు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కోస్గి శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ లు 1)టి.వంశీ,2) శ్రావణ్ మరియు ట్రాక్టర్ డ్రైవర్ మధు రెడ్డి ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, మొరం తరలించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎసై తెలిపారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న తాసిల్దార్



**మల్దకల్ సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ మండల తాసిల్దార్ ఝాన్సీరాణి కుటుంబ సమేతంగా గురువారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమె కుమారుని పుట్టినరోజు సందర్భంగా దేవాలయం సందర్శించుకోగా అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు తాసిల్దార్ దంపతులకు స్వామివారి శేష వస్త్రం అందజేశారు. ఆమె కుమారుని పుట్టినరోజు సందర్భంగా దేవాలయం సందర్శించుకోగా అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు తాసిల్దార్ దంపతులకు స్వామివారి శేష వస్త్రం అందజేశారు.

# అడవులు వన్య ప్రాణుల సంరక్షణ

– విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులు, సిబ్బంది త్యాగాలు మరువలేనివి – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అడవులు, వన్య ప్రాణుల సంరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులు, సిబ్బంది త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో డి.ఎఫ్.ఓ కార్యాలయ ఆవరణలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో అటవీ అమరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి విధి నిర్వహణలో అమరువీరులైన అటవీ సిబ్బందికి నివాళు లర్పించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అటవీ అమరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అటవీ సంపద రక్షణ లో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరులను స్మరించుకొని ప్రతి ఒక్కరు పర్యావరణ రక్షణ కు పాటు పడాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, డి.ఎఫ్.ఓ సత్యనారాయణ, ఫ్లయింగ్ స్క్వాడ్ డి.ఎఫ్.ఓ గణేష్, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### దామరగిద్ద క్లస్టర్ నూతన గ్రామ
## పరిపాలన అధికారిగా వై యాదయ్య



**దామరగిద్ద సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** దామరగిద్ద క్లస్టర్ నూతన గ్రామ పరిపాలన అధికారిగా వై యాదయ్య గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం తహశీల్దార్ తిరుపతయ్యతో సమావేశం అయ్యారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి విధులను బాధ్యతగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ తో కలిసి అన్ని సంక్షేమ గురుకుల విద్యాసంస్థల డీసీవోలతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నాణ్యతలేని బియ్యం వస్తే వాటిని వెంటనే వెనక్కి పంపించేయాలని సంక్షేమ గురుకులాల అధికారులకు సూచించారు. ఈ విషయంపై ఆయా వసతి గృహాల ఇన్చార్జిలకు గట్టిగా సూచించాలని తెలియజేశారు. బియ్యం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే గురుకులాల ఇన్చార్జులు, డీసీవో లు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలేని బియ్యాన్ని విద్యార్థులకు పెట్టడానికి వీలు లేదని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మైనారిటీ అధికారి అఫ్జలుద్దీన్, డిసీజీవో శుభ లక్ష్మి, డిసిఒలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి) :** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను ఘనంగా సన్మానించారు. గురువారం మండలంలోని తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఎలుకతుర్తి మార్కెట్ నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీ అధ్యక్షులు సంతాజీ ,ఉపాధ్యక్షులు బొక్కల ప్రవంతి ,సభ్యులు జోడుముద్దల వెంకటస్వామి తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధమల్ల వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో విద్యుత్ అధికారుల పొలం బాట

- డిఈటి ఇంచార్జ్ డిఈ ఆనందం
- భద్రతపై విద్యుత్ రైతులకు అవగాహన
- రైతులు విద్యుత్తు సిబ్బందికి సమస్యలను తెలియజేసి ప్రమాదాల నుండి రక్షించుకోవాలి.



**రాయపర్తి, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం సెక్షన్ లోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో గురువారం పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఈ.టి ఇంచార్జ్ డిఈ ఆనందం వర్ధన్నపేట ఎ డి ఈ నటరాజ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ రైతులతో భద్రత గురించి వివరించారు. %ఠి183ఞ%184 ఈ యొక్క టీజీఆర్లో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో సర్వే చేయడం జరిగింది. ఏది చేయడానికైనా మా యొక్క సిబ్బందికి తెలియపరచి ప్రమాదాల నుండి కాపాడు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు మరియు ఏ ఇ ఎం దయాకర్ ,పురుషోత్తం రాజు మరి ఇతర సిబ్బంది ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన



**రాయపర్తి, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాలసభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, విధులు, బాధ్యతలు, లైంగిక రక్షణ పై అవగాహన కల్పించారు. బేటి బచావ్, బేటి పడావో, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్లు 100,1098, 181, 1930 ,14567,155326 పథకాల పైన వివరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అంగన్వాడి టీచర్ యమునా, ప్రవళిక, ఆశ, లత, ప్రధాన ఉపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, అనిత, మమతా ,రవీందర్, యోగ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- మెనూ ప్రకారం భోజనం - విద్యార్థులు శ్రద్దగా చదవాలి
: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ మండలం చౌడారంలోని మాడల్ స్కూల్, కేజీవీబీని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించాలని, శానిటేషన్ నిర్వహించాలన్నారు. విద్యార్థులు కూడా వారి రూమ్లను నీట్గా పెట్టుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఆహారం ఎలా ఉంది. మెనూ ప్రకారం ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని, విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం 9,10 వ విద్యార్థులతో మాట్లాడుతు ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు లేచాక మీరు ఏయే పనులకి ఎంత సమయం కేటాయిస్తున్నారు అని ఒక్కో విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావాలి అంటే ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకోవాలన్నారు. కష్టం గా ఉన్న సబ్జెక్ట్ ల పైన ఎక్కువ ఫోకస్ పెట్టడం, రివిజన్ చేయడం లాంటివి ఇప్పటి నుండే అలవాటు చేసుకోవాలన్నారు. 10 వ తరగతి లో మంచి మార్కులను స్కోర్ చేసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమం ల్లో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా..

- రైతులకు యూరియా అందేలా చేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది-చల్లా ధర్మారెడ్డి..



**పరకాల, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎఫ్జె గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులపక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప..ఆచరణలో పనులు చేయడం లేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచకుండా వారిని కష్టాలపాలు చేస్తున్నదన్నారు.వ్యవసాయం చేయాల్సిన అన్నదాతలు రాత్రి, పగలు తేడా లేకుండా సొసైటీల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ఈ ప్రభుత్వానికి.. స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లైనా లేదన్నారు. మా బీఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు యూరియా అందుబాటులోకి వచ్చేదాక ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. యూరియా ఏదని అడిగిన అన్నదాతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.సీఎం రేవంత్రెడ్డి రైతులను కించపరిచేలా మాట్లాడుతున్నారని, యూరియా కొరత లేదని సమస్యను పక్కదోవ పట్టించడం ముఖ్యమంత్రి అసమర్థతకు నిదర్శనమ న్నారు. యూరియా కోసం గోస పడుత్ను రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పకుండా తాకుతుందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్పై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేలా గోబెల్స్ ప్రచారం చేస్తున్నదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు చెబుతూనే అదే ప్రాజెక్ట్ నుంచి నీళ్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఘోష్ కమిషన్తో కాంగ్రెస్ పార్టీ రిపోర్ట్ తయారు చేయించి, దాని ఆధారంగా కేసీఆర్పై సీబీఐ విచారణ చేయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై,శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ శంకుస్థాపన చేసే పనిలో ఉన్నారు తప్ప కొత్తగా చేసిందేమిలేదు. అర్ధరాత్రి రైతులు సొసైటీలకాడ ఇంత గోస పడుతుంటే ఎమ్మెల్యే ఎక్కడ పోయారని ప్రశ్నిస్తున్న.యూరియా అడిగినవారిపై కేసులు పెట్టడం కాదు..వారివద్దకు వచ్చి యూరియా ఇప్పించు నీకు చేతనైతే. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

**శాయంపేట, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** మండలంలోని మైలారం జోగంపల్లి గ్రామాలలో ఉన్న పంట పొలాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వరంగల్ శాస్త్రవేత్తల బృందం పత్తి, వరి,మొక్కజొన్న పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాముల నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలనీ సూచించారు. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు మరియు 1 గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ పది లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలనీ సూచించారు. పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి ఆరు నుండి ఎనిమిది లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె 1500 సిపిఎం ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లనికామైడ్ 0.25 మీ. లీ. చొప్పున 200 లీట్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగులు , ఆకు మాడు తెగులు గమనించడం జరిగిందని నివారణకు కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున మొవ్విలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని అలాగే ఆకుమాడు తెగులు నివారణగా ప్రాపికోనజోల్ అనే మందును ఎకరాకి 200



ఎంఎల్ కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. వరి పంటలో కాండం తొలచు పురుగు మరియు పాము పొడ తెగులు ఆశించడం జరిగింది. కాండం తొలిచిపురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోలు 0.3 మి. లీ. చొప్పున లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. పాము పొడ తెగులు నివారణకు వాలిడా మైసిన్ 2 మి లీ చొప్పున లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట రాజకుమార్, ఆర్. విశ్వతేజ,ఏవో గంగా జమున,అన్వేష్ ఏఈఓ పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈవీఎంలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈవీఎం గోదాంల ఉన్న భద్రతా చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాంను కూడా పరిశీలించి, నియమిత గోదాంనకు తరలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయ లక్ష్మీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస రావు, శ్యామ్ సుందర్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్



**రాయపర్తి సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :** వ్యవసాయముపై కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వల్లనే యూరియా కొరత ఏర్పడింది టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా పంపిణి చేయాలనీ డిమాండ్ చేస్తున్నట్లు రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి యూరియా మీద ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవడంలో రైతులపై ఎలాంటి ప్రేమ లేదు కమిట్మెంట్ లేదు అని వ్యవసాయం పై పూర్తి నిర్లక్ష్య వైఖరితోనే ఈ రోజు సమస్య ఏర్పాటయింది అన్నారు. రైతులు వ్యవసాయం వదిలి రోడ్ల మీద ధర్నాలు చేస్తుంటే, రైతుల కన్నీళ్లు తుడ్చే నాధుడే లేదు అన్నారు.రైతులకు సరిపడా యూరియాలో రాయపర్తి మండలానికి 10 శాతం యూరియా కూడా రావడం లేదు అనివరి సీజన్ టైమ్ అయిపోయాక యూరియా ఇస్తారా ఇప్పటికీ చాలా కాలం సీజన్ అయిపోతుంది వరి పొట్టకు వస్తుంది. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా యూరియా ముందే ముందు జాగ్రత్తతో నిల్వ ఉండేది అనీ కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు కరెంటు సక్రమంగా రావడం లేదు కాలువలో టైం కు నీళ్లు రావడం లేదు రైతులకు యూరియా బస్తాలు టైం కి ఇవ్వడం లేదుఇప్పటికి రైతులు అనేకసార్లు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నప్పటికీ సరైన జవాబు లేదు ప్రభుత్వం నుండవరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం 40 గ్రామాలతో అతిపెద్ద మండలం కేంద్రంగా ఉన్నది. ఈ పరిస్థితి చెక్కదిద్దకపోతే రాయపర్తి మండలంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేయవలసి ఉంటుంది.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు చిన్నల రాజబాబు, బొడ్డు రంగయ్య, ఐత కుమార్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, గౌని అఖిల్, ఉబ్బని మధు, ఐత జంపి, ఎండీ యకూబ్, రమాకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం జరిగిన తోపులాటలో గాయపడిన రైతులను పరామర్శించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బాధిత రైతులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన రైతు మునవత్ మాంజ్యా నాయక్, ఊకల్ గ్రామానికి చెందిన రైతు బొల్లెబోయిన ఐలయ్యా యూరియా కోసం ఉదయం 4:00 గంటల నుండి లైన్లో నిలబడగా, యూరియా బస్తాల కొరకు జరిగిన తోపులాటలో గాయపడి, ఒకరికి వెన్నుపూస కు గాయం అవ్వగా, ఇంకొక్కరికి కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి. పరామర్శించిన వారిలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు కృష్ణమూర్త, మునవత్ వెంకన్న, బొడ్డు రంగయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉపేందర్ రెడ్డి, సదా శ్రీనివాస్, గౌని అఖిల్,జ మరియు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి) :** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గురువారం రోజు 10 వ డివిజన్ కాపువాడ మరియు 11వ డివిజన్లలో రూ.60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ప్రాధాన్యత పరంగా అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన ప్రతి పనిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంతిన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, దేవరకొండ విజయ సురేందర్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సంగీత్ ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పరామర్శ



**పరకాల, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) :** పరకాల నియోజకవర్గం పరకాల మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన జంగిలి లక్ష్మణరావు, జంగిలి వెంకట రాజేశ్వరరావులు ఇటీవల కాలంలో మృతి చెందగా గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, మండల కోశాధికారి ఏదునూరు లింగయ్య, గ్రామ మాజీ సర్పంచులు జంగిలి ప్రకాష్ రావు, జంగిలి దేవేందర్ రావు, భూత్ అధ్యక్షులు అంబరగొండ శీను, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చల్లా..





**పరకాల, సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) :** కొద్ది రోజు లుగా అనారోగ్యంతో బాధప డుతూ గురువారం తెల్ల వారుజామున మృతిచెందిన పరకాల మాజీ జెడ్పీటీసీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరు మొగిలి పార్థివదేహాన్నివారి స్వగ్రామమైన వెంకటాపూర్ గ్రామంలో సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే మొగిలి అకాల మరణం చాలా బాదాకరమని విచారం వ్యక్తం చేశారు. మొగిలి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.

**పరకాలలో పరామర్శలు :** పరకాల పట్టణంలో వివిధ కారణాలతో మృతిచెందిన పుల్ల సారయ్య, దగ్గు గోపమ్మ పార్థివదేహాలను సందర్శించి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ఓదారుస్తూ వారి మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై అసత్యపచారాలు చేయడం సరికాదు

- మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్,
మాజీ ఎంపీటీసీ గడిపె విజయ్ కుమార్

**శాయంపేట సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ నాయకులపై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అని మైలారం సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ అన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైలారం గ్రామంలో చేపడుతున్న పెద్ద చెరువు కట్ట పనులు తాము అడ్డుకోలేదని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ హుస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు పనులు నిలిపివేసినట్టు స్వయంగా కాంట్రాక్టరే ఒప్పుకున్నా, పనులు అడ్డుకోలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పనులు ఆగిపోయింది కండ్ల ముందు కనిపిస్తున్నా అవాస్తవాలు మాట్లాడడం ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.పనులు అడ్డుకోకపోతే రోడ్డు ఎందుకు ఆగిపోయిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. రోడ్డు పనులు ఇష్టారీతిని చేపడుతున్నా ప్రశ్నించొద్దా అన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తున్నది ఎవరో ప్రజలకు ఇప్పటికే అర్థమైందని తెలిపారు. అధికారంలో ఉన్నామని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను పట్టించుకోకుండా టీఆర్ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# దామర సైదులు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )



బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన దామెర సైదులు (42) అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న రోడ్డు భవనాల %డ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ద్వారా లక్ష రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొడిగె నరసింహ, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, నల్లబోతు సత్తయ్య, దామెర ఉదయ్ కుమార్, మోదుగు శేఖర్ రెడ్డి, బుడుగేస్వామి, దామర లింగయ్య, లక్ష్మణ్, స్వామి నాగరాజు, మత్స్యగిరి, సందీప్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం,

కోదాడ టౌన్,సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):

స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా బాలాజీ నగర్ లో ఉన్న అగ్నిమాపక కార్యాలయాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు









తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది అధికారులు మాట్లాడుతూ... వరద సమయంలో కానీ ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వాలో విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో.. అలాగే అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిబ్బంది అధికారులు ఎలాంటి సేవలు అందిస్తారో విద్యార్థులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫైర్ సిబ్బంది అధికారులు చేసే సేవలు అభినందనీయమని వారిని శాలువ కప్పి ఆదిత్య స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో.. ఫైర్ స్టేషన్ అధికారులు సుబ్బిరామి రెడ్డి, శ్రీనివాస్ రావు, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ,మహేష్, ప్రవీణ్,భాస్కర్, మట్టయ్య, రవి. మరియు ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కొండపల్లి హైందవి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలి - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

చింతలపాలెం సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :

విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ





సందర్భంగా పదో తరగతి సైన్స్ క్లాసులో పాల్గొని విద్యార్థుల నోట్‌బుక్స్ పరిశీలించారు. నిజజీవితంలో ఉపయోగపడే ప్రాథమిక కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు ఏ కోర్సు ఎంచుకోవాలో పదో తరగతి నుంచే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి వేరువేరు జీవన శైలులు ఉంటాయని, వాటికి తగ్గట్టుగా ఇంటర్, డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలని సలహా ఇచ్చారు. పదో తరగతి లో బాగా కష్టపడి చదివితే భవిష్యత్తు మెరుగవుతుందని, వార్షిక పరీక్షలకు ప్రణాళికలు వేసుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, ఆర్ఐలు వాసుదేవరావు, ఆత్రేయతో పాటు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుద్రమ్మ చెరువును మరో లక్నవరం చేస్తా..!

**ఎమ్మెల్యే మందుల సామెల్**

**పర్యాటక కేంద్రంగా మార్చేందుకు యోచన**

**ఈ ప్రాంత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా**

**టూరిజం శాఖ అధికారులతో కలిసి రుద్రమ చెరువు పరిశీలన**

తుంగతుర్తి, సెప్టెంబర్ 11, (ప్రజా జ్యోతి):

కాకతీయుల కాలంలో మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో సుమారు 1000 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన రుద్రమ్మ చెరువుకు మహర్దశ పట్టనుంది. గత బిఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన చెరువు ను నేటి ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి సహకారంతో మరో లక్నవరం లా.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం టూరిజం శాఖ అధికారులతో కలిసి రుద్రమ చెరువును పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జాతీయ రహదారిని



ఆనుకొని నిండుగా ఉన్న చెరువు, చెరువు కింద సాగైన పచ్చని పంటలు, చెరువు చుట్టూ కొండలు పక్కనే ఉన్న ఎత్తయిన రుద్రమ్మ గుట్ట ఆహ్లాదకరంగా కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ అధికారులకు చెరువు విశిష్టతను ఎమ్మెల్యే వివరించి మాట్లాడారు. సుమారు 1000 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రుద్రమ చెరువు నిండి మత్తడి దూకిందంటే ఈ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసినట్లేనని ఈ ప్రాంత ప్రజల నమ్మకం అన్నారు. ఈ చెరువు కింద సుమారు 30 వేల ఎకరాల పంట భూమి సాగు అవుతుందని తెలిపారు. ఇలాంటి పురాతనమైన చెరువును టూరిజం శాఖ అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సామెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి పర్యాటక కేంద్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల



అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, టూరిజం శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక తహసిల్దార్ దయానందం, డి ఈ విద్యాసాగర్ రావు, ఏఈ లు మణికంఠ, అజీష్, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, నాగారం మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్,సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్, మాజీ ఎంపిటిసి ఆత్రం, వెలుగు పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, ఉపాధ్యక్షుడు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు, రామదుగు నవీన్,గంగరాజు, కుమ్మరి సోమన్న, నరసింహ, సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి ప్రాథమిక పాఠశాల్లో ఎన్ సి ఈ ఆర్ టి బృందం సర్వే

తుంగతుర్తి, సెప్టెంబర్ 11,(ప్రజా జ్యోతి):

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో



అమలవుతున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) ప్రోగ్రాం పై పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఢిల్లీ నుంచి ఎన్ సి ఈ ఆర్ టి బృందం గురువారం సర్వే చేసింది. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల ను సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో జరుగుతున్న బోధన - అభ్యాసన ప్రక్రియను పరిశీలించడమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడింది. ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం అమలు విధానం, విద్యార్థుల ప్రాథమిక పఠన - గణన నైపుణ్యాలు-స్థాయి అంచనా, ఉపాధ్యాయుల అనుభవాలు, తల్లిదండ్రుల భాగస్వామ్యం-పిల్లల విద్యలో వారి పాత్ర, టి ఎల్ ఎం వినియోగం తదితర రికార్డులు



తనిఖీ చేసింది. తనిఖీల్లో అకాడమిక్ కన్సల్టెంట్ లు ఎన్సిఈఆర్టీ ప్రొఫెసర్ మోను సింగ్, ఎస్ సి ఆర్ టి ప్రతినిధి శ్రీధరా చార్యులు, మండల విద్యాధికారి బోయిని లింగయ్య, వెంపటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడబోయిన శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ, సిఆర్పి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నిమ్మనబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, శీలోజు రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

### అదే స్ఫూర్తితో సమస్యల పై ఉద్యమాలు చేయాలి: తమ్మినేని వీరభద్రం

### మిర్యాలగూడలో ఘనంగా వారోత్సవాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 11,( ప్రజాజ్యోతి ):

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర



కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లోని గూడూరు లో సిపిఎం ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం అగ్రనేతలు పలువురు హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహాలకు, అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు,పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించారన్నారు. ఎంతోమంది ముస్లింనాయకులు నాయకత్వం వహించి ప్రాణాలుపోగొట్టుకున్నారని గుర్తు చేశారు. నాడు పీడిత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగాబతుకుతున్నారన్నారు. దేశ స్వాతంత్ర్య పోరులో గానీ,తెలంగాణ సాయుధ పోరాటంలోగానీ బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని హిందు ముస్లింల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించిచైతన్యపరిచేందుకు సిపిఎంఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాట



స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని కమ్యూనిస్టు శ్రేణులకు కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండానే భవిష్యత్తు ప్రత్యామ్నాయం అన్నారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని,ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందన్నారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని,4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ నెల 17న, నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకుడు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు వనం నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడావత్ రవి నాయక్,జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి తోటి జర్నలిస్ట్ల ఆపన్న హస్తం

### గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ బాస్కర్ కుటుంబానికి 1.40 లక్షల ఆర్థిక సహాయం చేసిన టివి 5 బృందం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 11,( ప్రజాజ్యోతి ):

తమతో కలిసి మెలిసి పనిచేసిన వ్యక్తి విధి వక్రీకరించి,గుండెపోటుతో అకస్మాత్తుగా చనిపోవడం తో పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వున్న ఆ కుటుంబానికి తామున్నామంటూ భరోసా కల్పించారు టివి 5 ఉమ్మడి నల్లగొండ జిల్లా రిపోర్టర్ల బృందం. ఇటీవల



టీవీ5 మిర్యాలగూడ రిపోర్టర్ గా పనిచేస్తున్న దండ భాస్కర్ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రిపోర్టర్ గా సంఘంలో మంచి పేరు తప్ప ఆర్థికంగా కూడబెట్టక పోవడంతో, అతని ఆకస్మిక మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. పరిస్థితి తెలుసుకున్న టీవీ5 ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా టీవీ5 రిపోర్టర్లు వారి శక్తి కొలది 1.40 లక్షల రూపాయలు పోగేసారు. గురువారం ఈదుల గూడా లోని భాస్కర్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి 1.40 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా రిపోర్టర్లు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దంపతులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 11,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ కు చెందిన మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కుటుంబ సభ్యులను గురువారం మిర్యాలగూడ మాజీ





ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు దంపతులు పరామర్శించారు. రెండు రోజుల క్రితం భార్గవ్ తల్లి తిరునగరు మల్లేశ్వరమ్మ మృతిచెందగా, భార్గవ్ కుటుంబ సభ్యులు అమెరికాలో ఉండటం వలన మల్లేశ్వరమ్మ పార్థివదేహాన్ని కామినేని ఆస్పత్రిలో భద్రపరిచారు. కాగా మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు దంపతులు భార్గవ్ ఇంటికి చేరుకొని మల్లేశ్వరమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మహీమూద్, ఖాదర్, గోవింద్ రెడ్డి, బాబ్జి తదితరులు ఉన్నారు.

## క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం




**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి** రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్ లో భాగంగా మండల స్థాయి గణితం, సామాన్య శాస్త్రాలపై క్విజ్ కాంపిటీషన్ హై స్కూల్ స్థాయి ,ప్రైమరీ స్థాయి క్విజ్ పోటీలు ఎంఆర్‌సిలో నిర్వహించడం జరిగిందని ఎంఈఓ ఆంధ్రయ్య తెలిపారు. ఈ పోటీలలో హై స్కూల్ స్థాయిలో మధుప్రియ, చౌటుపల్లి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి శ్రీలస్య కమ్మర్ పల్లి, అబియాను, కోనసముందర్ ప్రైమరీ స్థాయిలో మొదటి బహుమతి జి.మహావీర్ కోనసుందర్ ద్వితీయ బహుమతి జి. సాధ్య శ్రీ, హసకొత్తూరు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మధుపాల్ అర్ పి లు శంకర్ గౌడ్, పసుపుల ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుమతిల ప్రదానం





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి.** హిందూ ధర్మ పరిరక్షణ సమితి కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా ఊరేగింపు నిర్వహించి మట్టి గణపతులతో మంగళహారతులతో నిర్వహించిన వినాయక మండపాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 వినాయక మండపాల నిర్వాహకులను సన్మానం చేయడం జరిగింది. పాటి హనుమాన్ హనుమాన్ బృందం మెమొంటోలు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి మాదిగ యూత్, రెండవ బహుమతి గ్లోబల్ యూత్, మూడవ బహుమతి పద్మశాలి సంఘం, స్పెషల్ జ్యూరీ చత్రపతి చత్రపతి యూత్ ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కమ్మర్ పల్లి గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా భజనలతో మంగళహారతులతో భక్తి పాటలతో డి జె శబ్దాలు లేకుండా వినాయక ఊరేగింపు నిర్వహించడం బ్రహ్మాండంగా ఉంది. యువత చెడు ధోరణి వెళ్లకుండా భజనలతో వెళ్లిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి బహుమతులు డొనేట్ చేసినవారు డాకూరి ఉదయ్ కి హిందూ ధర్మ పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు దొంతుల రమణయ్య, ఉట్నూర్ రాజశేఖర్, భోగ రామస్వామి, అమెడ నరేందర్,ఆమెటి శంకర్, అజయ్ , అడిచర్ల రవీందర్,ధాత్రిక రాజ్ కుమార్, ఉట్నూర్ ధోని మరియు యువకులు, మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యువతకు ఆర్థిక విద్యపై అవగాహన



**మోర్తాడ్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతకు ఆర్థిక విద్య అవగాహన కల్పించుటకు వర్క్ షాప్ సర్టిఫికెట్ ప్రోగ్రాం ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ పెద్దన్న ప్రారంభించారు. పెట్టుబడులు ఎలా ఆర్థిక వృత్తి లాభాలు ఎలా సాధించాలి అనే అంశం పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సందేహాలను నివృత్తి చేశారు షేర్ మార్కెట్ ఆదాయ వ్యాయామాల రేట్ల పై కుల కుషంగా తెలిపారు. రెండు రోజులపాటు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్ శీర్షిక ను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీ ముంబై వారి రూపకల్పనతో కుటాక్షకోటి లిమిటెడ్ సౌజన్యంతో ఐక్యూఐసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం భూపతి డాక్టర్ ఏ బాలచంద్రం డాక్టర్ యు దశరథ్ ఎం అవంతి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసముందర్ పీఏసీఎస్‌లో యూరియా కొరత.. రైతుల ఆవేదన



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ లోని ప్రాథమిక సహకార సంఘంలో యూరియ ఎరువుల కొరత వాళ్ళ రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. వరి పంటకు రెండో దశలో పిచికారీ చేసే సమయంలో ఒక్కో రైతుకు కేవలం ఒకటే యూరియా సంచి అందించడం వల్ల సరిపోవడం లేదని రైతులు వాపోయారు. వరి సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ఎరువుల సరఫరా తగినంతగా లేకపోవడం పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.రెండవ డోస్‌లో కనీసం రెండు బ్యాగులు అవసరం అవుతాయి,కానీ ఒక బ్యాగుతో పిచికారీ పూర్తి కావడం లేదు.పంట దిగుబడి తగ్గిపోతుందేమో అన్న భయం మాకు వేస్తోంది,అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో లేకపోవడంతో మార్కెట్‌లో ధరలు పెరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి,అవసరమైన యూరియా ఎరువును సమయానికి అందించాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ విషయమై ఫోన్లో ప్రజా జ్యోతి అడుగగ కొరత లేకుండా చేస్తామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మోర్తాడ్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మోర్తాడ్ మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు. రేపటి భావితరాలకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిఆర్టియు మండల అధ్యక్షులు ప్రగతి కుమార్ కార్యదర్శి రాములు యుటిఎఫ్ అధ్యక్షులు దండు గంగాధర్ కార్యదర్శి బాలరాజు ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి రవీందర్ త పాస్ అధ్యక్షులు రవి ఎస్జిటి యూనియన్ అధ్యక్షులు మధుసూదన్ రావు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ




**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం నాగపూర్, ఉప్లూర్,రాజరాజేశ్వర్ నగర్ లో ని గ్రామపంచాయతీలో నర్సరీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని, ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లో, గ్రామంలో సోలారైజేషన్ ప్రతిపాదనలను ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ పరిశీలించి నట్లు తెపిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి లు సంధ్య, సిబ్బంది ఉన్నారు.

## మినీ జూబ్లీకి బహుమతి



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి.** పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి గణపతి పెట్టడం వల్ల కమ్మర్ పల్లి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మినీ జూబ్లీ కాలనీకి అవార్డు రావడం సంతోషకరమని అన్నారు. ఎస్ ఐ అనిల్ రెడ్డీ చేతుల మీదుగా బహుమతి అంది చ్చారు. ఈ కార్యక్రమం లో బద్రి,శేఖర్. రమణయ, నూకల చిన్న మలయ్య పాల్గొన్నారు.

### బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్

## ప్రారంభించిన మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్




**ఇందల్వాయి మండలం ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్. 11** ఇందల్వాయి ఇందాల్ వై గ్రామంలో జెడ్పిహెచ్ఎస్. బ్యాట్మెంటన్ కోచింగ్ క్యాంపును ప్రారంభించిన.. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్యాంపు ప్రారంభించడం జరిగింది అనంతరం నవీన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న. రోజుల్లో అనేకమైన క్రీడల్లో పాల్గొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రధానోపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని నవీన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీనాదం ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు గోపి శ్యామ్ రావు సత్యనారాయణ క్రీడాకారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారం తాండలో బ్రిడ్జి కోత

– తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్



**రాజంపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** ఇటీవలి వర్షాల ప్రభావంతో రాజంపేట మండలంలోని అన్నారం తాండ ప్రాంతంలో కొత్తగా నిర్మించిన బ్రిడ్జి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనదారులకు ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆర్గొండ%–%అన్నారం తాండ శివారులో రోడ్డు పెద్దఎత్తున దెబ్బతినడంతో రాకపోకలు తీవ్రంగా కష్టసాధ్యమయ్యాయి. ఈ మార్గంలో ప్రయాణించే బైక్‌దారులు క్షణాల్లో స్లిప్ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, గ్రామస్థులు కలిసి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి, రోడ్డు మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టి, శాశ్వత నిర్మాణం చేయాలని అధికారులు, ఎమ్మెల్యే తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం: సీతాలే రమేష్



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** పోతంగల్ మండల కేంద్రంలో కొంతల నాగయ్య కుటుంబానికి చెందిన పెద్దదిక్కు చనిపోయారు, విషయం తెలుసుకున్న పోతంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ సీతాలే రమేష్ నాగయ్య కుటుంబానికి దహన సంస్కారల నిమిత్తం 13వేల 500 రూపాయలు మానవత్వంతో స్నేహితుల సహకారంతో అందజేశారు. ఎవరికి ఏమైతే నాకేంటి అని పట్టించుకోకుండా ఎంతోమంది ఎవరి పనులలో వారు బిజీగా ఉంటారు కానీ.. డాక్టర్ సితాలే రమేష్ ఎవరికైనా ఆపద వచ్చినా సమయములో,రక్తదానం మరియు , వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన స్నేహితుల ద్వారా విరాళం అందజేస్తుంటారు. ఆయన గురించి గొప్పగా చెప్పుకోకుండా ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటారు, ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు సితాలే రమేష్, మేకల పీరజి,మేధారి దశరథ్ ,మంగలి విశ్వనాథ్, గంట్ల రాజు, సాయిలు,%ఎ% నాగేషం,వీరయ్య, కొంతల పిరాజీ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆర్గొండ పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**రాజంపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్పిక్ కస్టమర్ సర్వీస్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పిక్ నిజామాబాదు, కామారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏ. ప్రణయ్, జూనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునుగురు హరీష్, కామారెడ్డి డీలర్ ఎల్లంకి రాజమౌళి, ఆర్గొండ సొసైటీ సెక్రటరీ సాయిలు పాల్గొన్నారు. అలాగే రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామస్తులు శివయ్య, నారాయణ, నర్సింలు, రవి, శ్యామ్, కమలాకర్, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు.

## జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం

– ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 11. (ప్రజాజ్యోతి)** జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు,అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## శివాయిపల్లిలో వైద్య శిబిరం



**రాజంపేట సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో గురువారం రాజంపేట పీహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. శిబిరంలో జ్వరాలతో బాధపడుతున్నవారికి రక్తపరీక్షలు చేసి, మలేరియా, డెంగ్యూ, రాపిడ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎంలు రజిత, చంద్రకళ, యాదమ్మ, ఆశా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో పలు కాలనీల్లు రోడ్లు అధ్వానం

**బాన్సువాడ టౌన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 11.** గురువారం బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ పట్టణంలో పాత అంగడి బజార్ ఇస్లాంపురా కాలనీ, గౌలిగూడ కుమ్మరిగల్లి, పాత బాన్సువాడ కాలనీ లలో వెళ్లే రోడ్డు వర్షపు నీళ్లు పడగానే రోడ్డు గుంతలు పడి బురద మయంగా మారి కళాశాల విద్యార్థులు,వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహన దారులకు గుంతలు ప్రమాద కరంగామాన వాహనాలు చెడి పోవడం జరుగుతుంది. కాలనీ వాసులు మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ లు, నల్ల టాక్స్ అన్ని కట్టిన రోడ్డు, డ్రైనేజ్ వేయకపోవడం వలన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజ్ సరిచేయాలని కోరుతున్నారు.. తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారులకు సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మించాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతు సబ్ కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయము లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మాజి రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి , సాయిబాబా ,బోడ రాంచందర్, రమేష్ యాదవ్,ఇషాక్,చాకలి సాయిలు,నాగనాథ్ ఉబేద్, అఫ్జల్, లతీఫ్, మొకీమ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు కరెంటు, యూరియా అందివ్వలేని అసమర్ధ ప్రభుత్వం

- కొడిపల్లి నుండి తరలించిన 50 బూస్టర్ తిరిగి తేవాలి
- రైతులకు వెంటనే యూరియా అందివ్వాలి
- విద్యుత్ ఏడికి మెమోరాండం
- కౌడిపల్లి ధర్నాలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 11** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల నష్టం చేస్తుందని కరెంటు, యూరియా తాగునీరు, ఇలా అనేక రకాలుగా ఇబ్బంది పెడుతుందని కౌడిపల్లి నుండి తరలించిన బూస్టర్ ను వెంటనే కౌడిపల్లికి రప్పించాలని లేనియెడల మహాధర్నాలు చేపట్టి ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడతామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో లో వోల్టేజ్ ,యూరియా సరఫరా సమస్యలను నిరసిస్తూ ధర్నా రాస్తారోకో విద్యుత్ కేంద్రం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై జాతీయ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ కౌడిపల్లి సబ్ స్టేషన్ లో ఉన్న 50 ఎంవిఏ బూస్టర్ ను అక్రమంగా సదాశివపేటకు తరలించారని నాటి నుండి కౌడిపల్లి, చిలప్ చెడు, కొల్చారం మండలాలకు తీవ్ర లో వోల్టేజ్ సమస్య తలెత్తి రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. లో వోల్టేజ్ తో పాటు కరెంటు కోతలతో రైతులు పగలు రాత్రి పొలాలకి పరిమితమవుతున్నారు అని అన్నారు. అలాగే పంటలకు సమయానికి యూరియా లభించక ప్రతిరోజు రైతు నానా కష్టాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ పాలనలో 24 గంటలు నాణ్యమైన ఉచిత కరెంటును రైతులకు అందించమన్నారు. యూరియా కష్టాలు తెలవకుండా రైతులకు అన్ని విధాల ఆదుకున్నామని గుర్తు చేశారు. కానీ నేడు రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని పంట సమయానికి యూరియా కొరత పంటకు ముందు జీలుగు విత్తనాలు కూడా అందించలేని దుర్భర స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. యాసంగి బోనస్ జిల్లాలో 32 కోట్లు ,నర్సాపూర్ నియోజకవర్గానికి 8 కోట్లు బకాయిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత వారం పది రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామాల్లో కరెంటు లేక ప్రజలు అష్ట కష్టాలు తాగునీటి కోసం పడుతున్నారని కిలోమీటర్ల మేర నీటి కోసం వెళు_న్నారని అన్నారు గ్రామాల్లో నిధులు ఇవ్వమంటే కలెక్టర్ లేవని తేల్చి చెప్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార కార్యక్రమాలకు ఎమ్మెల్యేని ఆహ్వానించకుండా ఓడిన వారిని ఆహ్వానించడం ఎంతవరకు సమంజసమన్నారు ప్రభుత్వం వెంటనే 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందివ్వాలని వారం రోజుల్లో కౌడిపల్లి నుండి తరలించిన బూస్టర్ ను తిరిగి కౌడిపల్లికి చేర్చాలని లేనియెడల మహాధర్న చేపట్టి సమస్యలు పరిష్కారమే అయ్యేవరకు విడిచే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనంతరం ఏడి రమణ రెడ్డి,ఏ ఈ శరత్ కుమార్ లకు మెమోరాండం అందజేశారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి, చిలప్ చేడ్, కొల్చారం పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, అశోక్ రెడ్డి, గౌరీ శంకర్ గుప్తా జిల్లా నాయకులు చిలుముల దుర్గారెడ్డి ,మహిపాల్ రెడ్డి నాయకులు ప్రవీణ్ కుమార్, కిషోర్ గౌడ్, ముకుంద రెడ్డి, రాజు నాయక్, నవీన్ కుమార్ గుప్త, అమర్ సిం,గ్ పోల నవీన్ కుమార్ ,మంగళపర్తి సందీప్ కుమార్, బెస్త అనిల్, కుత్బుద్దిన్ ,సంజీవ్, పాషా శివరాజ్ ,కోనాపూర్ సంతోష్, ప్రతాప్ గౌడ్, రవి సాగర్, రామాంజనేయులు, ఆంజనేయులు, శేఖర్ ,ప్రవీణ్ లక్ష్మయ్య, రవి ,మూడు మండలాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలి

- కొల్చారం పిహెచ్సి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి) 11 సెప్టెంబర్** కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ , మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్ర

- రోడ్డు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు - సూచిక బోర్డులు సైతం కనిపించని వైనం
- తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు - తక్షణమే పిచ్చి మొక్కలు తొలగించాలంటున్న స్థానికులు





**అందోలు, సెప్టెంబర్11, (ప్రజా జ్యోతి):** ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్రతో జాతీయ రహదారి కి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అటువైపుగా ప్రయాణం చేసే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఆందోల్ మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 161 పై అన్నాసాగర్ వద్ద రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డుపైకి విస్తరించిన స్థితి ఆర్ అండ్ బి అధికారుల మొద్దు నిద్రకు నిదర్శనంగా నిలుస్తుంది. దీంతో అటువైపుగా ప్రయాణం సాగించే ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించక ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంతంలో పలుమార్లు ప్రమాదాలు కూడా సంభవించాయి. అన్నా సాగర్ పెద్ద చెరువు కట్ట మీదుగా వెళుతున్న జాతీయ రహదారి మలుపులతో కూడుకుని ఉంది. సుమారు 2కి.మీ ల మేర విస్తరించి ఉన్న కట్ట ప్రాంతంపై రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని నివారించేందుకు ఏర్పాటుచేసిన సూచిక బోర్డులను సైతం ఈ పిచ్చి మొక్కలు కప్పి వేయడంతో రోడ్డుపై మలుపులు ఉన్న విషయం వాహనదారులకు తెలియక ప్రయాణంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానికులు స్పందిస్తూ.. తాము తరచూ ఈ మార్గం గుండానే తామ పంట పొలాలకు రాత్రుళ్ళు సైతం వెళతామని రోడ్డుపక్కల పెరుగుతున్న ఈ పిచ్చి మొక్కలతో ప్రయాణ యోగ్యమైన రోడ్డు ప్రాంతం కుంచించుకుపోతుందని ఎదురుగా భారీ వాహనాలు వస్తుంటే తాము రోడ్డుపై పెరిగిన పిచ్చి మొక్కల్లోకి నక్కుకొని నిల్చోవలసి వస్తుందని వాపోతున్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఆర్ అండ్ బి అధికారులు త్వరగా స్పందించి రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలి

- పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిఆర్ఓకి వినతి
- వెంటనే జిల్లా ట్రెజరీ అధికారులతో మాట్లాడిన డిఆర్ఓ





**జహీరాబాద్, సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ రెండు రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న దాంట్లో భాగంగా గురువారం కలెక్టరేట్ వెళ్లి సీఐటీయూ ఆధ్వర్యంలో డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. వెంటనే డిఆర్ఓ స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ మరియు ట్రెజరీ జిల్లా అధికారులతో మాట్లాడి తక్షణమే వేతనాలు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ పట్టణం లో వీధులను శుభ్రంగా ఉంచి శానిటేషన్ వాటర్, ఇతర విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం నెలనేలా జీతాలు ఇవ్వకపోవడం సరైనది కాదని, ఈ విదానం రాష్ట్ర ప్రభుత్వానికి తగదనీ, తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ట్రెజరీల ద్వారా వేతనాలు అంటే కార్మికులకు ఉపయోగపడాలి తప్ప ఈ రకంగా నష్టం జరగకూడదు అని, ప్రతినెల వేతనం రాకపోవడంతో కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని ఆ విషయంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టకుండా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. తక్షణమే వేతనాలు ఇవ్వకుంటే ఆందోళన ఉధ్రుతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యశోద సంజీవ్, మోహన్, సిద్ధమ్మ, నాగమ్మ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిశీలించారు. లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆస్థి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని ఎస్పీ ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు అన్ని విభాగాల్లో ప్రావీణ్యత సాధించాలని, స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా విని మర్యాదపూర్వకంగా స్పందించాలని సూచించారు. సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్ కనిపించేలా ఉంచాలని తెలిపారు. ఆన్ లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్‌పై పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని వ్యాపార వర్గాలను కోరారు. ఈ తనిఖీలో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, అమీన్ పూర్ సిఐ నరేష్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తం వుండాలి

- విష జ్వరాల నివారణకు పరిశుభ్రతే ఆయుధం
- సారధి కళాకారుల సందేశం



**కొమురవెల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కొమురవెల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సారధి కళాకారుడు పిన్నింటి రత్నం గానం, టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్ ప్రసంగాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ “డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి జ్వరాల నివారణకు పరిశుభ్రత తప్పనిసరి. ఈగలు, దోమలు పెరగకుండా ప్రతి ఇంటి వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. నీటి నిల్వలు లేకుండా డ్రై డే పాటించాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, కళాకారులు సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి, ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ ఆలయ హుండీ లెక్కింపు

- రూ.10.25 లక్షల ఆదాయం



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం బీరంగూడలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 193 రోజుల తర్వాత జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్ స్పెక్టర్ రంగారావు సమక్షంలో శనివారం నిర్వహించిన లెక్కింపులో మొత్తం రూ.10,25,254 నగతు వచ్చినట్లు అధికారులు తెలిపారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ లెక్కించిన నగదు, బంగారు%-%వెండి ఆభరణాలు, భక్తులు సమర్పించిన విరాళాలను సక్రమంగా భద్రపరచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జమ చేస్తామని. ఆలయ అభివృద్ధి పనులు, సౌకర్యాల మెరుగుదల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపారుకార్యక్రమం ఈవో శశిధర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్, మహేష్ కుమార్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్ గౌడ్‌తో పాటు దేవాదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నంగునూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి సత్యం ఇటీవల మృతి చెందడంతో ఘనపూర్ గ్రామస్తులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి గ్రామస్తులు తలా కొంత ఆర్థిక సాయం వేసుకొని లక్ష రూపాయల ఆర్థిక సాయంని మృతుడు ఆర్ఎంపి సత్యం పెద్ద కూతురు పేరిట బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ పత్రాలను గురువారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎం పీ గా సత్యం గ్రామానికి ఏనలేని సేవ చేశాడని అతని సేవలను మర్చిపోలేమని అతని కుటుంబానికి దాన సంస్కారాల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు సత్యం పెద్ద కూతురు పేరు మీద గ్రామస్తులమందరం కలిసి లక్ష రూపాయల డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ పత్రాలను వారి కుటుంబానికి అందజేయడం జరిగిందని గ్రామ నాయకులు విజేందర్ రెడ్డి తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో వారి కుటుంబానికి గ్రామస్తులందరం ఆపదలో అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.



## ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్







**సిద్ధిపేట , సెప్టెంబర్ 11, (ప్రజాజ్యోతి) :** క్రమశిక్షణతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరమైన జీవితం గడపగలమని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భవిష్యత్తులో ప్రభుత్వ డిగ్రీ, మెడికల్ ఇతర కళాశాలలో కూడా నెలకు ఒకసారి బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో సరిపడినన్ని బ్లడ్ యూనిట్లు లేనందువల్లే ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని, సేకరించిన రక్తాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడినవారికి, ప్లేట్ లెట్స్ తగ్గిన నిరుపేద రోగులకు అందజేస్తామని చెప్పారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువకుడు రక్తదానంలో ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి, పండ్లు, జ్యూస్ అందజేశారు. డాక్టర్లు ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం డోనర్ సర్టిఫికేట్లు అందజేశారు.కలెక్టర్ కళాశాలలోని జువాలాజీ ల్యాబ్‌ను సందర్శించి భద్రపరిచిన జంతువులు, కీటకాలను పరిశీలించారు. ల్యాబ్ నిర్వహణను అభినందిస్తూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూడా ఇంత స్థాయిలో ల్యాబ్ లేదని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కను నాటారు.ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో మాట్లాడుతూ కలెక్టర్ క్రమశిక్షణతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేస్తేనే ఆరోగ్యకరమైన జీవితం గడపగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ధనరాజ్, కళాశాల సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ చేతుల మీదుగా ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**నంగునూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన నంగునూరులోని తాసిల్దార్ కార్యాలయంలో గురు వారం నాడు తాసిల్దార్ సరిత చేతుల మీదుగా ఫోటో ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా నంగునూర్ ఫోటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు గురువారం నాడు నంగునూర్ తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ సరిత చేతుల మీదుగా ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందన్నారు ఈ ఎక్స్పో కార్యక్రమం సెప్టెంబర్ 19, 20, 21 తేదీల్లో హైటెక్స్ కన్వెన్షన్ ఆల్ నర్సింగ్ హైదరాబాదులో మూడు రోజులపాటు ఫోటో ఎక్స్పో నిర్వహించడం జరుగుతుందని కావున ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లింగంలతో పాటు అధికారులు నంగునూరు ఫోటో యూనియన్ సందే బోయిన రమేష్ ప్రధాన కార్యదర్శి పరుశరాములు బాలకిషన్ అఖిల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంకి అభినందనలు

**ఎయిర్పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ ఎక్స్పీరియెన్స్ ప్రోగ్రామ్‌లో లెవల్ 4 అక్రెడిటేషన్ సాధించిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** జీఎంఆర్ ఏరో ఆధ్వర్యంలోని కన్సార్టియం-జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వరల్డ్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అక్రెడిటేషన్ ప్రోగ్రామ్‌లో లెవల్ 4 అక్రెడిటేషన్ పొందింది. విశిష్టమైన ప్రయాణికుల సేవల కోసం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన ఎయిర్‌పోర్టుల ప్రత్యేక వర్గంలో చేరిందని అన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సిఈఓ ప్రదీప్ కణీకార్ మాట్లాడుతూ.. లెవల్ 4 అక్రెడిటేషన్ సాధించడం మా కార్యకలాపాల కేంద్రంలో ప్రయాణికులను ఉంచే అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంఅను, ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచేందుకు మేము చేసిన వ్యూహాత్మక పెట్టుబడులను ఇది మరల ధృవీకరిస్తుందన్నారు. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ గ్లోబల్ గేట్వేగా ఉన్న మా స్థానాన్ని బలపరుస్తుంది. మేము నిరంతరం సాఫీ, సమర్థవంతమైన, మరియు భద్రమైన ప్రయాణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. మా లక్ష్యం కేవలం అంచనాలను తీరించడం మాత్రమే కాకుండా, వాటిని మించిపోయే స్థాయి సేవలను అందించడంఃఆపరేషనల్ ఎక్సలెన్స్ మరియు విమానయాన భవిష్యత్తుపై మా దృష్టిని ప్రతిబింబించే ప్రపంచ స్థాయి అనుభవాన్ని ఇవ్వడం అని ఎయిర్పోర్ట్ సిఈఓ ప్రదీప్ పాణికర్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ - టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూజేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు బి.దేవేందర్, టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కలాల్ సుదర్శన్ గౌడ్, మెతుకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, బుచ్చన్న, ఉపాధ్యక్షులు ప్రభాకర్, సలహాదారు యాదయ్య, ప్రచార కార్యదర్శి జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శులు యాదగిరి, శ్రీనివాస్, సతీష్ బాబు,విక్రమ్,శ్రీకాంత్ గౌడ్, విజయ్, సుధీర్ కుమార్, అనిల్ కూమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కాలనీలోని ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

**- మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్**

**- టీఎన్జీవోస్ కాలనీ సర్వేనెంబర్ 156లో ప్రభుత్వ భూమి ఆక్రమణలను అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులు**

**- అక్రమన దారులకు, బిఆర్ఎస్ నాయకులు మధ్య వాగ్వివాదం**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** టీఎన్జీవోస్ కాలనీలోని ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్ డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవ్పల్లి పరిధిలోని టీఎన్జీఎస్ కాలనీలో ఉన్న 156 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు జెసిబిల సాయంతో చదును చేస్తుండడంతో ప్రభుత్వ భూమి ఆక్రమణలు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఆక్రమణదారులకు, బిఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్రవాగ్వివాదం చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను నచ్చజెప్పి పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎన్జీవోస్ కాలనీలోని 156 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అప్పటి ప్రభుత్వం 5 ఎకరాల ప్రభుత్వ భూమిని బంజారా బస్తి వారికి కేటాయించింది. అయితే అప్పటినుంచి ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోవడంతో కబ్జారాయిలు గురువారం జెసిబిల సాయంతో కబ్జా చేయడానికి చదును చేస్తుండగా సమాచారం రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు అక్కడికి చేరుకొని ప్రభుత్వ భూమి కబ్జాలను అడ్డుకున్నారు. ఇది ప్రభుత్వ భూమి బంజారా బస్తికి కేటాయించారని మీరు ఎలా చదును చేస్తారని అక్కడ ఉన్న నిర్వాహకులను అడగడంతో ఎలాంటి సమాధానం చెప్పలేదు అన్నారు. దీంతో రాజేంద్రనగర్ తహసిల్దార్ కు ఫోన్లో సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వ భూమిలో ఎవరికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని తెలియజేశారు. పోలీసులు వచ్చి అక్కడ చదును చేస్తున్న జెసిబిలను అక్కడ ఉన్నవారిని పంపించి వేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రజల హక్కులు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**







**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చుచే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లను, పనిచేసే వేళలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోజువారి మెనూ పట్టికను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. విద్యా, నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసి ఆహార భద్రతను పకడ్బద్దీగా నిర్వహించాలని ఆయన సూచించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణలో అమరవీరుల త్యాగం మరువలేనిది

**జిల్లా ఆటవిశాఖ అధికారి జ్ఞానేశ్వర్**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి) :** అటవీ సంరక్షణలో అసువులు బాసిన అటవీ శాఖ అమరవీరుల త్యాగం మరువలేనిదని వికారాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారి జి.జ్ఞానేశ్వర్ తెలిపారు. గురువారం అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆద్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జి.జ్ఞానేశ్వర్, జిల్లాలోని ఐదు రేంజ్ ల రేంజ్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్‌తో పాటు బీట్ ఆఫీసర్స్‌తో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జిల్లా స్థాయి సమావేశంలో భాగంగా ప్లాంటేషన్ కంప్లీట్ అయిన తర్వాత జిల్లాలోని వివిధ నర్సరీలలో మిగిలి ఉన్నటు వంటి మొక్కల నిర్వహణతో పాటు ఆ మొక్కలను కాపాడడం గురించి చర్చించడం జరిగింది. వర్షాలు ఇంకా కురుస్తున్నందున అవెన్యూ ప్లాంటేషన్ కి అనువైన ప్రాంతాలను గుర్తించి ప్లాంటేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అటవీ శాఖకు చెందిన వివిధ అంశాలను కూలంకుషంగా చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ కే.శ్యాంకుమార్, ధారూర్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి సరస్వతి, పరిగి రేంజ్ ఆఫీసర్ ప్రతిమ, కొడంగల్ రేంజ్ ఆఫీసర్ సవిత ఆయా రేంజ్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్ష సజావుగా నిర్వహించాలి

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి) :** సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం లైసెన్సుడ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించని 76 మంది థియరీ అభ్యర్థులు, 92 మంది ప్లాటింగ్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి కాపీయింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకురావాలని ఆయన సూచించారు. పరీక్ష రోజున నిరంతర విద్యుత్తు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. పరీక్ష కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్ఓ లలితా దేవికి సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సి. రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల ఆవిష్కరణ శక్తి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్తు నిర్మితమవుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోగల ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు ఆదర్శప్రాములని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తొడ్పడతయాని అన్నారు.ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ చల్ల నరసింహ రెడ్డి,రంగారెడ్డి జిల్లా బీసీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య, బీ స్మాట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మీనందర్ రావు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మారెడ్డి, స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్స్ వాసుదేవ్ రావు,కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సెంట్ జెవియర్ రాజు,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్,బీ- స్మాట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్, జనరల్ సెక్రటరీ వెంకట్, ట్రేజరర్ హిమబిందు, అడ్వైసర్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు, జాయింట్ సెక్రటరీ జేసుదాస్, ఆర్గనైసింగ్ సెక్రటరీ అఖిల్, తదితర స్కూల్ కరస్పాండెంట్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పశు వైద్యశాలలకు మందుల పంపిణీ

**- జిల్లా పశు వైద్య శాఖ అధికారి సదానందం**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** జిల్లాలో ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేక పాడి రైతులు, సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఎదురు చూస్తుండగా గత వారం పశు వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా పశు వైద్యశాఖ అధికారి సదానందం తెలిపారు. హైదరాబాద్ లోని డైరెక్టర్ కార్యాలయం నుండే మందుల ఆర్డర్స్ ఇవ్వగా అన్ని జిల్లాకార్యాల యాలకు మందులు పంపిణీ చేయబడినాయని అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబందించిన అన్ని రకాల టీకాలు వర్షాకాల ప్రారంభం నుండే అందుబాటులో ఉండగా గొర్రెమేకలలో చిటుకు వ్యాధి, అమ్మతల్లి రోగం, బ్లూటంగ్ సొల్లు రోగం తో పాటు పి పి ఆర్ వ్యాధి నివారణ టీకాలు, ఆవు గేదెలలో జబ్బవాపు గుండె వాపు రోగాలు గాలికుంటూ వ్యాధి, ఎల్ ఎస్ డి చర్మ ముద్ద వైరల్ రోగ నివారణ టీకాలు వేయడం జరిగిందని వివరించారు. గతంలో మాదిరిగానే త్వరలో అన్ని గొర్రె మేకలకు నట్టల మందులు కూడా సప్లై అవబోతున్నట్లు హెడ్ ఆఫీసు నుండి సంకేతాలు అందాయని తెలిపారు. 75% సబ్సిడీ పై గడ్డివిత్తనాల కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. సిబ్బంది కొరతా చాలా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న సెంటర్స్ కు ప్రక్క సెంటరు నుండి ఇంచార్జి అండ్ డిప్యూటేషన్ పద్దతి ద్వారా జిల్లాలోని అన్ని సెంటర్స్ నుండి పశువైద్య సేవలు అందించడానికి సాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు.

# నకిలీ మందులు దందా జోరు

**వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**




**యాలాల్ సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి :** యాలాల్ మండల లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో అగ్గనూరు గ్రామానికి చెందిన కురువ శేఖర్ రెండు ఎకరాల పత్తి పంటకు లక్ష్మాపూర్ చౌరస్తా లో ఉన్న ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లో పత్తి పంటకు కావలసిన పిచికారి మందులుకొనుగోలు చేయడం జరిగింది పిచికారి చేసినప్పటికీ అవి పని చేయకపోవడంతో కాసిన పత్తి కాయలు కూడా పురుగులు తిని పోవడం జరిగింది దీంతో అగ్రం గురైన రైతు నకిలీ మందుల అమ్మకాల నివారణపై అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు తన పొలంలో పత్తికాయలను స్వయంగా చూపించడం జరిగింది సంబంధిత ధనలక్ష్మిఫర్టిలైజర్ షాప్ యాజమాన్లు వారి సిబ్బందిని అక్కడికి పంపించి పరిశీలించగా పత్తి పంట దెబ్బతిన్నది వాస్తవమేనని అంగీకరించారు దాన్ని పునరుద్ధించేందుకు మందులు మార్చి ఇస్తామని చెప్పడం జరిగింది కానీ రైతులు మాత్రం వ్యవసాయ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు మూడుసార్లు పత్తి పంటకు మందుల పిచికారి చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు పంటను చూస్తే కనీసం పంటకు పెట్టిన పెట్టుబడి వస్తుందో లేదోనని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్ లపై తనిఖీ చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

**లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్**

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద పెద్ద వ్యాపారస్తుల వరకు



వివిధ పథకాల ద్వారా రుణ సదుపాయాలు అందిస్తున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలోకి పయనించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రగతి నగర్ లోని శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవాలయంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ పథకాలు అవకాశాలు వినియోగంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని శివప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద పెద్ద వ్యాపారం చేసేవారు వరకు అదేవిధంగా వ్యాపారం చేయాలి అనే ఆలోచన ఉన్నవారికి ఆర్థికపరమైన సహకారాన్ని అందించడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యాపార రంగంలో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని అరతలను బట్టి వ్యాపారాన్ని బట్టి రుణాలను మంజూరి చేసే వివిధ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశాలు ఇస్తున్నాయని శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ తనకు ప్రగతినగర్ తో ఎంతో అవినాభావ సంబంధం ఉందని ఇక్కడ ప్రజల తోటి మమేకమవడంతోపాటు తన వంతుగా ప్రజానీకానికి ఉపక రించే కార్యక్రమాలు చేయాలి అనే ఉద్దేశంతో సకల వర్ణాలకు ఉపకరించే ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దానికి స్పందించి సహకరించిన యావత్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. వ్యాపార రంగంలో ప్రతి ఒక్కరు రాణించాలి అనే సంకల్పంతో బ్రాహ్మణ ఐక్యవేదిక వర్ణభేదం లేకుండా సమాజాభివృద్ధికి పాటుపడుతూ ముందుకు వెళుతోందని అందులో భాగంగానే ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐసి అధికారి మాధవి బ్రాహ్మణ ఐక్యవేదిక బాధ్యులు ఆనంద్ శిరీష శైలజ లక్ష్మీనారాయణ సురేష్ పద్మలత ఫణి పవన్ ఆలయ చైర్మన్ చల్లా సుధీర్ రెడ్డి ఆలయ అర్చక స్వామి కృష్ణమాచార్యులు సోమేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ నగర్ కాలనీ ఆర్చ్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీ 2 ఆర్చి ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,ఉద్యమకారులు దూసరి మధుగౌడ్, పీ.వీ.రావు, అజయ్, పద్మ, కాలనీ అధ్యక్షులు యాదగిరి సాగర్, ఉపాదక్షులు వీరయ్య గౌడ్, కోశాధికారి రవికుమార్, ప్రధాన కార్యదర్శి రామస్వామి, సంయుక్త కార్యదర్శి రవికిషోర్, సహాయ కార్యదర్శి అంబాజి రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుకై మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన చలిగల్ గ్రామస్తులు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామ రైతులు ఏ 1 చికెన్ సెంటర్ నుండి రామాలయం వెళ్లే మార్గంలో అధిక వర్షాలకు వరదకు రోడ్ డ్యామేజ్ కావడంతో రోడ్ మరమ్మత్తులు చేపించాలని



గ్రామ రైతులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కోరారు.రైతులు యువకులు జీవన్ రెడ్డి తో మాట్లాడుతూ గతంలో మీరు వేసిన రోడ్డు ఇప్పటికి మరమ్మతులు మీరు చేయించినదే తప్ప గత పది సంవత్సరాలలో రోడ్డు మరమ్మత్తులు జరగలేదు మళ్లీ రోడ్ మరమ్మతులు మీరే చేయించాలని కోరారు సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి చలిగల్ గ్రామంలో ప్రతి పని నేను చేశాను ఇంకా ఏది ఉన్న చలిగల్ గ్రామానికి నేను చేస్తానని అన్నారు.రోడ్ మరమ్మతులకు నిధులు సమకూర్చడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

## జగిత్యాల లో 13వ రోజుకు చేరిన అష్టాదశ పురాణం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్11,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవనంలో మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణికులు బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ చే 18 రోజులపాటు 18 పురాణాలను తెలిపే కార్యక్రమంలో భాగంగా 11సెప్టెంబర్ 2025





గురువారం రోజున 13వ రోజు అయిన సందర్భంలో స్కంద పురాణంలోని వివిధ ఘట్టాలను హృదయాలకు హత్తుకునే విధంగా కన్నులకు కట్టినట్టుగా బుర్ర భాస్కర శర్మ అష్టాదశ పురాణాన్ని వివరిస్తుంటే వందలాది మంది శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు 13 వ రోజు గురువారం నాటి కార్యక్రమంలో గీత భవన్ కార్యదర్శి, ప్రాంపట్టి రవీందర్ ముఖ్య కార్యనిర్వహకులు గంప రజిని, నార్ల రజిని పాత రాధ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంపర్క్ ప్రముక్ అశోక్ రావు, సాయిబాబా దేవాలయం కోశాధికారి
మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మాతలు పాల్గొని 13 వ రోజు కార్యాక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ....

సుల్తానాబాద్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు జరిగిన జోనల్ స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. సుల్తానాబాద్ జోనల్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి, అండర్ -14,17 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్- 14,17 బాలికలు మొదటి బహుమతి సాధించగా, అండర్ 17 బాలురు మొదటి బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-14,ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. అథ్లెటిక్స్ అండర్ 14 బాలుర విభాగంలోఏం సంప్రీత్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి,200 మీటర్లలో రెండవ బహుమతి, జి హర్ష వర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ బహుమతి, అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్ సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల మనసికంగా, శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ సృష్టిలో ఒంటరివాడు లేడు

### ప్రకృతి ఎప్పుడూ మనతోనే ఉంటుంది

గొల్లపెల్లి, సెప్టెంబర్ 11 , ప్రజాజ్యోతి
మనిషి తరచుగా ఒంటరిగా ఉన్నానని భావిస్తాడు కానీ వాస్తవానికి ఈ సృష్టిలో ఒంటరితనం అనే స్థితి అసలు ఉండదు మనం ఒక్క క్షణం కూడా ప్రకృతికి దూరంగా జీవించలేం మన కళ్ళు తెరుస్తే ఆకాశం మనతోనే ఉంటుంది మన పాదం నేలపై పడుతుంది మన గొంతు దాహంతో ఎండిపోయినప్పుడు నీరు దాన్ని తడిపేస్తుంది మన శ్వాస గాలితో నిండిపోతుంది చివరికి మన శరీరానికి అంతిమ యాత్రలో కూడా నిప్పే తోడుగా ఉంటుంది ఈ ఐదు మూలకాలు మన జీవనయాత్రను మొదలుకొని చివరి వరకు తోడుగా ఉంటాయి ఆకాశం మన కలల విశాలతను సూచిస్తుంది అది పరిమితి లేని విస్తారాన్ని మన ముందు ఉంచుతుంది మేఘాలు వర్షం ఎండల రూపంలో అది మనకోసం క్షణక్షణం మారుతూ జీవనానికి అవసరమైన శక్తులను అందిస్తుంది ఆకాశాన్ని చూస్తూ మన ఆశయాలను పెంచుకుంటాం మనకలలుకూడాఆకాశంలాఎత్తుగా ఉంటాయిభూమి మనకు నిలయాన్ని ఇస్తుంది పాదం పెట్టిన క్షణం మనకు బలాన్ని ధైర్యాన్ని ఇస్తుంది మన పంటలు మన సంస్కృతి మన పుట్టుక అన్నీ భూమితోనే కలిసిపోయి ఉంటాయి మన పూర్వీకులు ఈ నేలపైనే జీవించారు మనం కూడా ఇక్కడే జీవిస్తున్నాం భూమి లేకపోతే మనిషి జీవితం నిలువదునీరు జీవనానికి మూలం దాహం తీర్చే నీరు లేకుంటే మనిషి ఒక్క రోజు కూడా ఉండలేడు నీరు శరీరానికి శక్తినిస్తుంది సమాజానికి ఆహారం పెంచుతుంది, ప్రకృతికిపచ్చదనాన్ని ఇస్తుంది నీటిని పంచుకోవడంలోనూ మనిషి సహజ అనుబంధాన్ని గుర్తిస్తాడు
గాలి మన శ్వాసకు ఆధారం ప్రతి శ్వాస మనకో కొత్త జీవాన్ని ఇస్తుంది గాలి లేకుంటే జీవం ఉండదు గాలి మన మాటల్లోనూ మనగానాల్లోనూ మన నిశ్శబ్దంలోనూ ఉంటుంది మొక్కలు పర్వతాలు సముద్రాలు కలసి మనకోసం గాలిని పరిశుద్ధం చేస్తాయి మనం శ్వాస తీసుకోవడం అంటే మనమంతా కలసి ఒకరిని ఒకరు నిలబెట్టుకోవడమేనిప్పు మనిషికి శక్తిని ఇచ్చింది



ఆహారాన్ని వండింది చలిని తరిమింది చివరగా మన శరీరానికి అంతిమ యాత్రలో సహచరమవుతుంది నిప్పు మనకు జీవనచక్రంలో రూపాంతరం తప్పదని గుర్తు చేస్తుంది ఒక రోజు శరీరంఈమూలకాల్లోకలిసిపోతుందిఈ ఐదు మూలకాల సహచర్యం మనిషి ఒంటరితనాన్ని పూర్తిగా తొలగిస్తుంది ప్రకృతి మనల్ని ఎప్పుడూ ఒంటరిగా అనిపించనివ్వదు మనం ఒక యంత్రంలా ఉన్నా ఆ యంత్రానికి ఆత్మ మనసు ఆలోచనలు అన్నీ కలిసిపోతే విశ్వాన్నే మనలో దర్శించగలము మనిషి తనలో సమన్వయాన్ని పెంచుకుంటే జీవితమే విశ్వానుభవంగా మారుతుంది నీటిని కాపాడటం గాలిని పరిశుభ్రంగా ఉంచటం, భూమిని పరిరక్షించడం నిప్పును సమయోచితంగా వినియోగించడం ఇవి కేవలం ప్రకృతికి కాదు మనకే లాభపడే విషయాలు మనం ప్రకృతితో కలసి ఉంటే ఎప్పటికీ ఒంటరిగా ఉండం ఈ భావన మనకు ఒక ముఖ్యమైన సత్యాన్ని చెబుతుంది మనిషి తనను ఒంటరివాడిగా అనుకోవాల్సిన అవసరం లేదు ప్రకృతి ప్రతిక్షణం మన పక్కనే ఉంది జీవనయాత్రలో మనకు తోడుగా ఉంది మనం ఆ బంధాన్ని గుర్తించి గౌరవిస్తే జీవితం మరింత అర్థవంతం అవుతుంది

అనంతుల భూమయ్య
సాహిత్యకారుడు,సామాజిక పరిశోధకుడు,
గొల్లపల్లి.

## భీష్మ పితామహుడు గంగాపుత్రుడు, ధర్మసింహాసనం ముందు వంగని శిలాస్థంభం

జగిత్యాల టౌన్,సెప్టెంబర్11, ప్రజాజ్యోతి
ప్రతిజ్ఞలో అచంచలుడు, ధర్మంలో అజేయుడు సనాతన ధర్మానికి నిత్య ప్రతీక.భీష్మ పితామహుడు సనాతన ధర్మానికి సజీవ ప్రతిరూపం. గంగాదేవి గర్భాన పుట్టిన ఆయనను గంగాపుత్రుడు అని పిలుస్తారు. ఆయన వ్యక్తిత్వం సమగ్రత, ప్రతిజ్ఞాశక్తి, ఆత్మ నియంత్రణ, త్యాగవైభవం, రాజనీతిజ్ఞానం, ధర్మానుష్టానం, గురుభక్తి, పితృభక్తి, ప్రజాహితబద్ధతలతో అక్షరాలా విశ్వకోశంలా నిలిచింది. భీష్ముడి జీవితం మానవ చరిత్రలో ధర్మానికి నిలువెత్తు దీపస్తంభం.భీష్ముడి భీషణ ప్రతిజ్ఞ ఆయనను మహాభారతంలో శాశ్వత చిహ్నంగా నిలిపింది. సత్యం, వ్రతం, త్యాగం కోసం వ్యక్తిగత సుఖాలు, కుటుంబ ఆనందాలు అన్నింటినీ వదిలేయడం ఆయన ధర్మనిష్ఠకు నిదర్శనం. ఆయన జీవితం నిజాయితీ అంటే ఏమిటి, ధర్మం ముందు ఎవరూ గొప్పవారు కారు, వ్రతం అనేది ఎంత పవిత్రం అన్నదానికి నిత్యస్ఫూర్తి.పాండవ కౌరవ యుద్ధంలో ఆయన కర్తవ్యాన్ని ధర్మసంకటంలోనూ నిబద్ధతతో



నిర్వర్తించిన విధానం నేటి యువతకు గొప్ప పాఠం. శత్రువులు పాండవులు అని తెలిసినా, తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించడం ఇదే నిజమైన వృత్తి నైపుణ్యం, ఇదే నిజమైన కర్తవ్యభావం.భీష్ముడు కేవలం యోధుడు కాదు, ఆచార్యుడు కూడా. ధర్మశాస్త్రం, రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, నైతికత, కర్తవ్యనిష్ఠ వీటన్నిటిపై ఆయన ఇచ్చిన ఉపదేశాలు భీష్మపర్వంగా మహాభారతంలో సాక్ష్యాలుగా నిలిచాయి.ఆయన జీవితం చెబుతుంది "వ్యక్తిగత కోరికల కంటే సమాజహితం పెద్దది, శక్తి కంటే నీతి శక్తివంతం, పదవికంటే కర్తవ్యమే ప్రధానమైనది" అని.ప్రస్తుత యువత భీష్ముడి వారసత్వాన్ని తెలుసుకోవాలి. త్యాగం, ప్రతిజ్ఞ, నిబద్ధత, కర్తవ్యనిష్ఠ, నీతి, ధర్మబలం ఇవి లేకపోతే ఏ విజయమూ శాశ్వతం కాదు. నేటి సమాజంలో అవినీతి, మోసం, వ్యక్తిగత ప్రయోజనాలు పెరిగిపోతున్న వేళ, భీష్ముని ఆలోచనలే మనకు మార్గదర్శకాలు కావాలి.అందుకే భీష్మ పితామహుడు కేవలం మహాభారతంలోని పాత్ర కాదు సనాతన ధర్మానికి సజీవ ప్రతీక, నైతికతకు చిహ్నం, ప్రతిజ్ఞకు ప్రాణమిచ్చిన శిలామూర్తి, ధర్మపాలనలో శాశ్వత దీప్తి.

## అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-11: (ప్రజా జ్యోతి )
అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.పి.టి. ద్వారా డైరెక్టర్ సెర్ప్ గోపాల్ అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ చేయూత పథకం కింద వృద్ధులకు, దివ్యాంగులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, వితంతువులకు, నేతన్నలకు, గీత కార్మికులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, బీడి టేకేదార్లు, డయాలసిస్ ఫిలేరియా పెషెంట్లకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని అన్నారు. ప్రస్తుతం వృద్ధుల పింఛన్ తీసుకుంటున్న వారు మరణిస్తే వారి స్థానంలో జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయడం, హెచ్.ఐ.వి, డయాలసిస్ పింఛన్ పోర్టల్ ఓపెన్ ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సంబంధించి రెండు రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని ఒక రిజిస్టర్ లో మంజూరు చేసిన ఫించన్ దారుల వివరాలు, మరో రిజిస్టర్ లో అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలు రాయాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ దారులు మరణిస్తే వెంటనే పెన్షన్ వారి జీవిత భాగస్వామి కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ జారీ వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని అన్నారు. బర్త్, డెత్ సర్టిఫికెట్ 6 నెలల లోపు మాత్రమే స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు జారీ చేయాలని, 6 నెలల తర్వాత రెవెన్యూ డివిజన్ అధికారికి మాత్రమే ఆ హక్కు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చేయూత పింఛన్ దారులు మరణిస్తే వెంటనే చనిపోయినట్లు మార్కింగ్ చేయాలని అన్నారు. పెన్షన్ తీసుకుంటున్న వారు శాశ్వతంగా వలస పోతే క్షుణ్ణంగా విచారించిన తర్వాత జె.బి.వై., ఏఏబివై పథకం లబ్ధిదారులకు ఈ స్కిమ్ వర్తించదని అన్నారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ క్షుణ్ణంగా విచారించి ఆర్డిఓ లకు రిపోర్ట్ అందించాలని, డిఆర్ఓ ద్వారా సెర్ఫ్ కు దరఖాస్తులు పంపడం





పెన్షన్ తీసి వేయాలని అన్నారు. ప్రజా భవన్ దగ్గర జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను వెంటనే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్టు 3 నుంచి 4 రోజులలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.
నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అర్హులైన పేదలకు అందాలని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినట్లయితే ఒకేసారి 20 వేల రూపాయల సహాయం అందుతుందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఆపద్బంధు, జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ ,బ్యాంక్ పాస్ పుస్తకం రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో వీటిని పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు నేతన్న కుటుంబాలలో ఈ పథకానికి ఎవరైనా అర్హులు ఉంటారు లేదు పరిశీలించి ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్ సెర్ప్ గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శుల, వార్డ్ ఆఫీసర్లు పోస్టల్ సిబ్బంది సెక్షన్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో గోదావరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పళ్ళు,బ్రేడ్ పంపిణీ..

సుల్తానాబాద్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)
గోదావరి అర్బన్ క్రెడిట్ కో.అపరేటివ్ సొసైటీ బ్యాంక్ చెర్మాన్ రాజశ్రీ హేమంత్ పాటిల్ జన్మదినం సందర్భంగా గురువారం సుల్తానాబాద్ గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పళు



ళ్ళ,బ్రెడ్,బిస్కట్ ప్యాకేట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ చిరంజీవి మాట్లాడుతూ తమ బ్యాంక్ చెర్మాన్ రాజశ్రీ పాటిల్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని, ఇటీవలే లండన్ లో జరిగిన లోకమత్ అవార్డ్ అందుకోవడం జరిగిందని, ఇంకా భవిష్యత్తు లో జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బందిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఎరుకొండ తిరుపతి, ఫీల్డ్ ఆఫీసర్ గుండా రమేష్,కుమారస్వామి, వరలక్ష్మి, తేజస్విని, బ్యాంక్ మిత్రాలు మొలగురి అంజయ్య గౌడ్,ప్రవీణ్. నల్ల శ్రీనివాస్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్ పై శిక్షణ ఇవ్వాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

### వేములవాడ అర్బన్ లోని కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 1 (ప్రజా జ్యోతి)

విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక ఏఐ టూల్స్ పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.
వేములవాడ అర్బన్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల





విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది, స్టోర్ రూము, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న భోజన, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు చుట్టూ అపరిశుభ్రత, రహదారి, విద్యాలయం భవనానికి ప్రహరీ లేనట్లు గమనించారు. విద్యాలయం ఆవరణను శుభ్రంగా చేయాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు, ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని.
పాఠశాలలోని 7వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సోషల్, సైన్స్ ఎకనామిక్స్ కంప్యూటర్స్ పాఠాలను బోధించారు. ఇంటర్ విద్యార్థులకు కంప్యూటర్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులను ఉదయం బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వచ్చే ముందు పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని వచ్చి విద్యార్థులకు సరిగ్గా విద్యాబోధన చేయాలని ఆదేశించారు.

# గుంతల రోడ్ల తో గాలిలో కలుస్తున్నాప్రాణాలు

## రోడ్డు పై గుంతలను పుడిపించమని బైఠాయించిన బారసా యువజన నాయకుడు గద్దల రామకృష్ణ...

అశ్వాపురం, సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి దినపత్రిక

అశ్వాపురం: మండలం లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాగులు, కాలువలు పొంగి ప్రధాన రహదారి పై రావడం తో రోడ్లు గుంతల పడి ప్రమాదాలకు నిలయంగా మారింది రోడ్డు గుంతల మైయం అవడం తో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాలకు గురవుతూ... ప్రాణాలు పోతున్నాయి అలాగే రోడ్డు వెంట పాదాచారులు నడవ లేని పరిస్థితి ఏర్పడింది. ఎంతో రద్దీగా ఉండే ఈ



రోడ్డు పై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపు లేనితనం, రోడ్డు ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది . ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ రోడ్డుపై ఉన్న గుంతల్లో కూర్చొని నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు.

# మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి

## - ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి
## -సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి)

దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తద్వారా ఒంటెద్దు పోకడలకు పోతున్న బిజెపిని గత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మేరకు నివారించగలిగామని మచ్చ గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ తీసుకున్న మాసలైన్ కార్యక్రమంతో విస్తృతంగా



ప్రజల్లోకి వెళ్ళగలిగామని మాస్ లైన్ లో వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమని మచ్చ అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ చూరి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రపంచం గర్వించదగ్గ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అటువంటి మహానాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సీతారాం ఏచూరి తనకున్న అపారమైన అనుభవంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కమ్యూనిస్టు దేశాలలో పర్యటించారని కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టు దేశాలకు కావలసిన సలహాలు సూచనలు సైతం ఏచూరి అందించారని గుర్తు చేశారు. సీతారామ్ ఏచురి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాలని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటాలను కొనసాగించాలని కోరారు. వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నేటి నుండి సెప్టెంబర్ 17 వ తారీకు వరకు పార్టీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను వాడవాడల నిర్వహించాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ బండారు శరత్ బాబు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీను, అజయ్ కుమార్, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య శిబిరం

కొత్తగూడెం సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంప్, కొత్తగూడెం లో ఉన్న భవిత సెంటర్ లో మూగ,చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా



న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతు వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరం ను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయంతో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ . ఎన్. టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎంఎంహెచ్ జయలక్ష్మి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జన సురక్ష శిబిరం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురువారం ఉదయం నెలపట్ల గ్రామంలో జన సురక్షా ప్రచార శిబిరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఆర్బిఐ, డి ఎఫ్ ఎస్ సూచనల మేరకు ఘనంగా నిర్వహించబడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, జనరల్ మేనేజర్ ఎం.జి. సుప్రభాత్, ఎల్ డి ఓ శ్రీ చేతన్ గోరెకర్, భారతీయ స్టేట్ బ్యాంక్ డీజీమ్ ఫ్ ఐ బినోద్ కుమార్ కస్తూరి , ఖమ్మం రీజినల్ మేనేజర్ బి రాజశేఖర్ , ఎ జి ఎం సత్యం నాయుడు, సీఎం ఆపరేషన్స్ ఫయాజ్ బాషా ,అడిషనల్ పీడీ డి ఆర్ డి ఏ జయశ్రీ ఇతర ఆర్బిఐ, ఎస్బిఐ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించరు. ఈ శిబిరంలో ప్రత్యేకంగా చర్చించబడీ ,ప్రజలకు చాలా ఉ పయోగకరమైన అంశాలు తెలియజేసినారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా వార్షిక ప్రీమియం ₹436 తో రెండు లక్షల బీమా రక్షణ ప్రధాన మంత్రి సురక్షా బీమా వార్షిక ప్రీమియం ₹20 తో ప్రమాద బీమా రెండు లక్షలు అటల్ పెన్షన్ యోజన 60 ఏళ్ల వయసు తర్వాత జీవితాంతం పెన్షన్ ₹1,000 %- ₹%5,000 వరకు జీరో బ్యాలెన్స్ పీఎంజే డి వై ఖాతాలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, ఉచిత కేవైసీ రీవెరిఫికేషన్ డిజిటల్ మోసాలపై అవగాహన, బ్యాంకు ఫిర్యాదుల పరిష్కారం వెంటనే






సహాయం అనవసర నిల్వలు,డార్మెంట్ ఖాతాల యాక్టివేషన్ మీ డబ్బు మీకు తిరిగి తక్షణ రిజిస్ట్రేషన్ సౌకర్యం శిబిరంలోనే సమోద,కార్డులు జారీఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాలు, యువత, బ్యాంక్ కస్టమర్లు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమం ను విజయవంతం చేసినరు.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
## అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి
## అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి,అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని,మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూలి అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులు వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు: కలెక్టర్

- ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- అమరుల త్యాగం మనకు స్ఫూర్తి
- అడవులను రక్షించడం అంటే భవిష్యత్ తరాల ప్రాణాలను రక్షించడం
- వన్యప్రాణి సంరక్షణ పర్యావరణ సమతౌల్యానికి అత్యవసరం
- ప్రతి పౌరుడు అటవీ సంరక్షణలో భాగస్వామి కావాలి

కొత్తగూడెం, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):

జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో, అడవులను కాపాడుతూ తమ ప్రాణాలను ధారపోసిన ధైర్యవంతులైన అటవీ అమరవీరులను స్మరించుకుంటూ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి కిష్ట గౌడ్ (ఐఎఫ్ఎస్సి) నేతృత్వంలో, కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ, సెంట్రల్ పార్క్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా వివిధ అటవీ శాఖ నుండి దాదాపు 500 మంది అటవీ సిబ్బంది పాల్గొని, ప్రజలకు అటవీ సంరక్షణ, వన్యప్రాణి రక్షణ ప్రాముఖ్యతను తెలిపారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గతంలో గుత్తి కోయల దాడిలో మరణించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాస్ విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ అటవీ సిబ్బందికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సెంట్రల్ పార్క్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో





కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ..అటవీ అమరవీరులు తమ ప్రాణాలను అర్పించడం ద్వారా మనకు గొప్ప బాధ్యత మిగిల్చారు. అడవులు కేవలం వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు. వారిని స్మరించుకోవడం ఘనత, వారి కలలను నెరవేర్చడం సమాజం బాధ్యత అన్నారు. అటవీ సిబ్బంది ప్రతిరోజూ ప్రమాదాలను ఎదుర్కొంటూ అడవులను కాపాడుతున్నారు. మాఫియా, వేటగాళ్లను అడ్డుకోవడంలో వీరు చూపుతున్న ధైర్యం అద్భుతం. పోలీస్ విభాగం ఎల్లప్పుడూ అటవీ సిబ్బందికి తోడుగా ఉంటుంది అని అన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం కేవలం స్మరణ కాదు, మనకు కొత్త ఉ త్సాహం అని సహచరులు అడవులను రక్షించడానికి ప్రాణాలు అర్పించారు. వారి త్యాగం మనకు మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో యు. కోటేశ్వరరావు, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, కొత్తగూడెం, కరుణాకర చారి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, ఇల్లందు, బి. బాబు, (డివైస్ సీఎం ), ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్, కిన్నెరసాని, కె. దామోదర్ రెడ్డి(డివైస్ సీఎం) , ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, పాల్వంచ, ఎం.డి. మక్బుద్దీన్ ,(ఏసీఎఫ్)ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, మణుగూరు, సుజాత, (ఏసీఎఫ్) ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఖ

# ఎర్రబోయిన పల్లి గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సీపీఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు తన్నీరు క్రిష్ణార్జునరావు

కల్లూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి

కల్లూరు మండలంలో కల్లూరు మండలం లో ఎర్రబోయినపల్లి గ్రామ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జున రావు మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజా సమస్యలు అక్కడికక్కడే నిలిచిపోయాయి అని అన్నారు. గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షపునీరు రోడ్లపైకి వస్తుందని వెంటనే శాశ్వతంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీల్లో రోడ్ల పైన బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని,అర్హులైన వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని,కోతులు,కుక్కల బెడద నుంచి ప్రజలను



రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని,గ్రామ పంచాయతీ పరిధిలో మిగిలిన సీసీ రోడ్లు కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి యస్ కే సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య,తిగుళ్ళ బాబు,తాళ్ళ వెంకటేశ్వరరావు,శీలం స్వామి,బీరవల్లి బాబు,రాములు తదితరులు పాల్గొన్నారు

# దాతలు సహకరించండి దాతృత్వం చాటుకోండి డిఎం రాజ్యలక్ష్మి

## ఆర్టీసీలో యాత్రాదానం వినూత్న కార్యక్రమం

సత్తుపల్లి సెప్టెంబర్11(ప్రజా జ్యోతి)

దాతలు సహకరించి దాతృత్వం చాటుకొని, నిరాశ్రయులకు వృద్ధులకు, దివ్యాంగులక, నిరుపేదల విద్యార్థులకు, పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు ఉచిత విహారయాత్రకు



తీసుకెళ్లే వినూత్న కార్యక్రమాన్ని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు రాజలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవ మాత్రమే కాకుండా, సంస్కృతి విలువల పరిరక్షణలో పాటు, సమాజానికి ఇచ్చే మానవత్వం బహుమతిగా, దాతలు సహకరించి పుణ్యక్షేత్రాలకు వెళ్లలేని వారికి సహాయం చేస్తే ఆర్టీసీ తరఫున వారు చూడవలసిన ప్రదేశాలను మేము చూపిస్తామని ఆమె అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి దాతలు, కార్పొరేట్ సంస్థలు ,ప్రజా ప్రతినిధులు విరాళాల ద్వారా యాత్రాదానం లో భాగస్వాములు కావచ్చు అని తెలిపారు. మీరు పంపించే విరాళాల ద్వారా ఏసి,సూపర్ లగ్జరీ,డీలక్స్ బస్సులు ఏర్పాటు చేస్తామని, మీ ద్వారా ఎంతో మందికి పుణ్యక్షేత్రాలను సందర్శించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి బుకింగ్స్ కోసం, వివరాల కోసం ఈ నెంబర్లను 9959225962,986619189 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

## సింగరేణి సిఐ బి. తిరుపతిరెడ్డి.

కారేపల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:

ఈనెల 13వ తారీకు శనివారం నాడు నిర్వహించు లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సి ఐ బి. తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో




తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్లో ఇరు వర్గాల కక్షిదారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ నెల 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీపడదగిన క్రిమినల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన,ఆర్థిక లావాదేవీలు, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం వుందని అన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షి దారులకు విజ్ఞప్తి చేశారు.

## సైన్స్ తోనే సమాజ పురోగతి సాధ్యం

తొర్రూరు, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )
సమాజ సమగ్ర పురోగతి సైన్స్‌తోనే ముడిపడి ఉందని, విజ్ఞాన శాస్త్రంపై మరింత అవగాహన పెంచుకునేందుకు శ్రద్ధతో కృషి చేయాలని మాటేడు పాఠశాల రిటైర్డ్ హెచ్‌ఎం,రిటైర్డ్ ఎంఈఓ పాకనాటి ఇందుమతి-లక్ష్మారెడ్డి, తొర్రూరు ఎంఈఓ మహంకాళి



బుచ్చయ్య పేర్కొన్నారు. మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రామానికి చెందిన ఎన్నారై ఆలకుంట్ల సుధాకర్ సహకారంతో జీవ భౌతిక రసాయన శాస్త్ర ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ సుధాకర్ మాతృమూర్తి ఆలకుంట్ల సత్తెమ్మ జ్ఞాపకార్థం రూ.60 వేల విలువచేసే సైన్స్ పరికరాలను పాఠశాలకు దాత తండ్రి ఆలకుంట్ల ఎల్లయ్య చేతుల మీదుగా ప్రయోగశాల పరికరాలు పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, విద్యార్థి దశనుంచి సైన్స్, పరిశోధనలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. పాఠశాలలో ప్రయోగశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థి, ఎన్నారై సుధాకర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి, పిఎసిఎస్ డైరెక్టర్ కె. జనార్ధన్ రాజు, పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్,రిటైర్డ్ హెచ్‌ఎంలు నరసింహారెడ్డి,భాస్కరాచారి, దాత తండ్రి ఆలకుంట్ల సుధాకర్, స్థానికులు లేగల వెంకటరెడ్డి,పినాకపాణి, శివరాత్రి జ్యోతి, ఏఏపిసి చైర్మన్ దుర్గమ్మ, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్ల గౌడ్, సంజయ్, రాజు, శోభ, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## సేవాతరుణి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తొర్రూరు, సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి )
లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణ




కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, సేవా తరుణి క్లబ్ నుంచి మల్టిపుల్ లో అవార్డు పొందిన పి జెడ్ సి లయన్ రేవూరి శ్రీదేవి, డిస్టిక్ గ్యాట్ లీడర్ లయన్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, తొర్రూర్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చిదిరాల నవీన్, డిస్టిక్ 320 నుండి నేషనల్ శ్రీ శక్తి ఉమెన్ ఎంపవర్మెంట్ కు సెలెక్ట్ అయిన లయన్ డాక్టర్ వేలూరు శారద, డాక్టర్ ఎస్. నాగవాణి,రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సేవా తరుణ్ సభ్యులు లయన్ అరుణ, లయన్ సబిత, లయన్ అనుపమ రెడ్డి లను సన్మాన పత్రం,షీల్డ్ అందజేసి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. సేవా తరుణి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మహంకాళి బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, లయన్ వెంకట్ రెడ్డి, లయన్ శారద, లయన్ నాగమణి, లయన్ రేవూరి వెంకన్న, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ దామెర సతీష్, లయన్ నవీన్, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ రేణుక రెడ్డి, సేవా తరుణి బృందం తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ఎస్సైకి సిపిఐ నేతల మెమోరాండం

### అక్రమ వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
### సిపిఐ మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ

మరిపెడ,సెప్టెంబర్11(ప్రజాజ్యోతి):
మరిపెడ మండల పరిధిలో కొనసాగుతున్న నల్ల బెల్లం,గంజాయి, నిషేధిత అంబర్,గుట్కా వంటి అక్రమ వ్యాపారాలను పూర్తిగా




నియంత్రించాలని సిపిఐ మండల సమితి తరఫున మండలం కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఒక వినతిపత్రాన్ని మరిపెడ ఎస్సై కొటేశ్వరరావుకు గురువారం అందజేశారు. మరిపెడమండలంలోని 48 గ్రామపంచాయతీలు,తండాలు, మరిపెడ మున్సిపాలిటీ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాల యువతపై ఈ అవాంఛనీయ వ్యాపారాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.చెడు వ్యసనాలకు బానిసై యువత భవిష్యత్తు దెబ్బతింటోందని గుర్తుచేస్తూ,అక్రమ వ్యాపారాల్లో నిమగ్నమైన వారిపై తక్షణమే పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల హితం కోసం,మండల అభివృద్ధి కోసం తప్పక ఈ వ్యాపారాలకు చెక్ పెట్టాలంటూ మారగాని బాలకృష్ణ ఎస్సైకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నీలికుర్తి గ్రామ కార్యదర్శి అనపర్తి సత్యం,పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,యుగేందర్ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# జోధ్ పూర్ లో ఘనంగా ప్రారంభమైన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

### దేశవ్యాప్తంగా పాల్గొన్న 500 మంది ప్రతినిధులు

జోధ్ పూర్/రాజస్థాన్, సెప్టెంబర్ 11: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)131వ జాతీయ సమావేశాలు రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో గురువారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. స్థానిక మహేశ్వరి భవన్ లో మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలను జోధ్ పూర్ మాజీ మహరాజ్, మాజీ రాజ్యసభ సభ్యులు గజ్ సింగ్ మహరాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రతిష్టాత్మకమైన జోధ్ పూర్ నగరంలో ఈ సమావేశాలు జరగడం సంతోషకరమని,దేశం నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులందరికీ అభినందనలని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఐక్యతను ప్రదర్శించడం ద్వారా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకో వాలని సూచించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం అయిన మీడియా పాత్ర మహోన్నతమైందని, ప్రజలను,రాజకీయ నాయకులను అప్రమత్తం చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందని అన్నారు. మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయని, ఒకప్పటి జర్నలిజం ఇప్పుడు లేదని, సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ



వచ్చిన తర్వాత వార్తల్లో ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కాకుండా అయోమయంలో పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తల ప్రమాదం ఉందని, వాస్తవాలను ముందుకు తెచ్చి వ్యక్తిగత పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా నిర్భయంగా తప్పుడు వార్తలను అరికట్టి, వాస్తవాలను ప్రజల్లోకి చేరవేయడానికి పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. డిజిటల్ యుగంలో పెన్ను శక్తి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఐఎఫ్ డబ్ల్యూజే లాంటి జర్నలిస్టు సంఘాలు జర్నలిజం పరిరక్షణ, జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలని గజ్ సింగ్ కోరారు. ఈ సమావేశాల్లో జోధ్ పూర్ మేయర్ కుంతీ దేవ్డా మాట్లాడుతూ, పాత్రికేయులు నిష్పక్షపాతమైన వార్తలను ప్రజలకు చేరవేయడం ద్వారా ఆయా రంగాల్లో మంచి ఫలితాలు వుంటాయని అన్నారు. కర్ణాటక ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అయేషా ఖానూమ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, నైతిక విలువల పరిరక్షణ పాత్రికేయుల చేతుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 500 మంది పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ముప్పై మంది జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాల్లో ఐఎఫ్



డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు ఉపేందర్ సింగ్ రాథోడ్, మోహన్ కుమార్(బీహార్), ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, కార్యదర్శులు విశ్వదేవరావు (ఉత్తర ప్రదేశ్) పులిపలుపుల ఆనందం(తెలంగాణ), కె.శాంతకుమారి(కర్ణాటక), బెనుధర్ పాండ(ఒరిస్సా), జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయకుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపూరావు, కంతేటి రమాదేవి, దూమర్ల భాస్కర్, మోయిజ్, పర్కాల సమ్మయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్,పంతాటి రవీందర్,సీనియర్ జర్నలిస్టులు రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

# డేటా సైన్స్ పైన ఉపాధ్యాయుల శిక్షణ

### ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై మెళుకువలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 11 ,( ప్రజాజ్యోతి )
మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన తీరును మార్చడానికి రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ ఉపాధ్యాయులకు వినూత్నంగా డేటా సైన్స్ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయాలను తెలుసుకోవడానికి శిక్షణను ఏర్పాటు చేశారు .దీనికి సంబంధించి గత నెల రోజుల క్రితం హైదరాబాదులో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన ఎస్ ఆర్ పి లకు శిక్షణను అందించారు . రాష్ట్ర ఆర్పీలతో జిల్లా ఆర్పీలకు ఈ విషయాలను అవగాహన కల్పించారు .డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి సంబంధిత శిక్షణను ఉపాధ్యాయులు అందరికి ఈ నెల 20 లోపు అందించాలని లేఖ నంబరు 1133-8/2025 విడుదల చేశారు .ఈ మేరకు 18 తేది నుంచి 20 తేదివరకు ఈ శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ప్రభుత్వం బోధన అభ్యసన ప్రక్రియలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా వివిధ మార్పులను తీసుకవస్తుంది. ఇప్పటికే కంప్యూటర్ విద్యను ప్యానెల్ బోర్డు ద్వారా డిజిటల్ తరగతులను ప్రభుత్వ పాఠశాలకు చేరువ చేసింది. ఈ డిజిటల్ తరగతులు వల్ల విద్యార్థులు ఆసక్తికరంగా విద్యను అభ్యసిస్తున్నారు .ఈ ప్యానెల్ బోర్డుల వినియోగంపై ఉపాధ్యాయులను తర్ఫీదు చేశారు. జిల్లా స్థాయిలో శిక్షణను అందించడమే కాకుండా



కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించే సమావేశాల్లో కూడా పానెల్ బోర్డు వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ద్వారా సంబంధిత ప్యానెల్ బోర్డులో ఆరు నుంచి తదితరులకు సంబంధించిన వివిధ విషయాలకు సంబంధించిన పాఠాలను పొందుపరిచారు. డిజిటల్ తరగతుల వలన అభ్యసన ఆసక్తికరంగాను అహల్లాదంగాను కొనసాగుతుందని అభిప్రాయం పలువురిలో వ్యక్తం అవుతుంది. దీంతోపాటు తాజాగా సాంకేతిక విద్యలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న డేటా సైన్స్ కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత విషయాలపై కూడా ఉపాధ్యాయుల్లో అవగాహన కల్పించడానికి శిక్షణ ఏర్పాటు చేసింది. దీనివల్ల ఉపాధ్యాయులకు సాంకేతిక పరిజ్ఞానం సొంతమవడం కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా పలు విషయాలను అభ్యసించే అవకాశం కలుగుతుంది. ప్రధానంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు భౌతిక రసాయన శ సాంఘిక శాస్త్ర మరియు ఆంగ్ల ఉపాధ్యాయులకు ఈ శిక్షణను అంది అందివ్వనున్నారు ఈ శిక్షణ ఫలాలు విద్యార్థుల దరికి చేరి సఫలమయ్యేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని పలువురు అంటున్నారు.

## మండల స్థాయి టిఎల్ఎం మేళ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):
తరగతి గదిలో బోధనా అభ్యసనను సమవర్ధవంతంగా ఆసక్తికరంగా మార్చడానికి టిఎల్ఎం ఎంతో ఉపకరిస్తుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు రమేష్ బాబు అన్నారు .సోన్ మండలం కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల స్థాయి టీఎల్ఎం మేళ నిర్వహించారు .మండల పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల చెందిన ఉపాధ్యాయులు తాము స్వయంగా తయారు చేసిన టిఎల్ఎం ను ప్రదర్శించారు. తెలుగు ఆంగ్లం గణితము



సైన్స్ లకు సంబంధించిన పలు టిఎల్ఎంలు ఆకట్టుకున్నాయి .బోధన అభ్యసన ప్రక్రియలో టిఎల్ఎం వినియోగంపై పలు ఉపాధ్యాయులు వివరించారు.ఉత్తమంగా ఎంపికైన మేళను అభినందించి దానిని జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపుతున్నట్లు రమేశ్ బాబు తెలిపారు .

## జ్వాలాముఖి ఋషి పంచమి వేడుకలు

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్
### మధుర సమాజ్ సంప్రదాయపు దుస్తులు ధరించి నృత్యాలు అనిల్ జాదవ్

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 11 సెప్టెంబర్:
బజార్ హత్నూర్ మండలంలోని చందునాయక్ తాండ గ్రామంలో







ప్రతీ ఏటా జిర్వహించే జ్వలముఖి కాలుబాబా ఋషి పంచమీ వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మహరాజ్, ధర్యావసింగ్ మహరాజ్, ప్రేమ్ సింగ్ మహరాజ్ కు సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రేమ్ సింగ్ మహరాజ్ ను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మధుర సమాజ్ సాంప్రదాయపు దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలా నాయకులు, మండల ప్రజలు భక్తులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గుతేల్చాలి

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ-పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్థక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది.



## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967